# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14, జులై 2024 16 పేజీలు


## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**ఓ నెగిటివ్ రక్తం అవసరమైతే ఇచ్చేందుకు సిద్ధం కలెక్టర్**

**జిల్లా ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదేశించారు.

2లో...

# వర్షం కోసం రైతులు ఎదురుచూపు




- విత్తనాలు వేసి నెలరోజులు కావస్తుంది
- వర్షాలు లేక ఎండుతున్న మొక్కలు
- పొలం దమ్ము చేయడానికి బావిలో నీళ్లులేని వైనం
- వర్షాలు లేక ఇప్పటికీ నిండని చెరువులు, కుంటలు
- వర్షాలు పడాలని వాన దేవుని వేడుకుంటున్న రైతులు

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడతాయి అనుకుంటే ఇప్పటికీ పూర్తిస్థాయిలో వర్షం పడకపోవడంతో విత్తనాలు వేసిన రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.వర్షాకాలం మొదలై నెల రోజులు గడిచిపోగా జూన్ మొదటి వారంలోనే మొక్కజొన్న, పత్తి కూరగాయల తదితర విత్తనాలు వేసిన రైతులు వర్షాలు లేకపోవడంతో విత్తనాలు, మొలసిన చిన్న మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది.మే 31 కల్లా నైరుతి ఋతుపవనాలు ప్రవేశిస్తాయి.







# వర్షం కోసం రైతులు ఎదురుచూపు

మొదటి పేజి తరువాయి...



జూలైలో 13 రోజులు గడిచిన ఇప్పటికీ పూర్తిస్థాయిలో వర్షాలు పడి వరదలు పారలేదు.అప్పుడో చినుకు ఇప్పుడో చినుకు తప్ప ఈ సీజన్‌లో పెద్ద వర్షమే పడకపోవడంతో చెరువులు,కుంటలు నిండకపోగా వ్యవసాయ బావిలలోకి ఇప్పటికీ నీరు రాక నార్లు పోసిన రైతులు పొలం దమ్ము చేయడానికి నీరులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**రైతు పరిస్థితి ఇబ్బందికరం....** వేసిన విత్తనాలు అలాగే ఉన్నాయి.ఎప్పుడు వర్షం పడుతుందా ఎప్పుడు మొలకలు వస్తాయా అని ఆశతో ఎదురు చూస్తున్నాడు.వర్షాకాలం ప్రారంభం అయి నెల కావస్తున్నా కానీ సరైన వర్షాలు పడక రైతులు చాలా బాధపడుతున్నారు.వర్షాకాలం ప్రారంభంలో వరినారు పోసి నారు మొలకెతినే నాట్లు వేసే సమయంలో వర్షాలు లేక వేసిన నారు ఎండిపోయే పరిస్థితి వచ్చింది.దేవుడు కరుణించి సరియైన సమయంలో వర్షాలు కురవాలని ప్రార్థిస్తున్నారు.రైతు దేశానికి వెన్నెముక రైతు మన ఆహార ప్రదాత రైతు దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం రైతు జీవితం కష్టంతో మొదలు రైతు జీవితం కష్టంతో ముగుస్తు కొన్ని సార్లు పంట నష్టాలతో ఆర్తిక ఇబ్బందులతో ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు. అయినా భూమాత బిడ్డ మట్టితో సహజీవనం చేసే కొల్పోడు నమ్మకం ప్రకృతితో మమేకమై జీవితాన్ని జీవించడం నేర్చుకున్న రైతుకు భరోసా ఇచ్చే వారు ఎవరు లేకుండా పోయారు.భూమిని నమ్మిన రైతు కొన్ని సార్లు నష్టం కొన్ని సార్లు లాభం పొందిన వచ్చిన లాభంలో తన భూమి కొనుగోలికే ఎక్కువ ప్రాదాన్యత ఇస్తాడు.నైరుతి రుతుపవనాలు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయి.సకాలంలో వర్షాలు కురిసి ఉంటే ఇప్పటికీ పంటలు మొలకలొచ్చేవి.వర్షాలు ఆలస్యమవుతుండడంతో పంట కాలం పొడిగింపు అన్నదాతకు ఇబ్బందిగా మారనుంది.రాష్ట్రవ్యాప్తంగా పంటలు వేసేందుకు పొలాలు సిద్ధం చేసినా వర్షం జాడలేకపోవడంతో విత్తనాలు వేయకుండా రైతులు ఎదురు చూస్తున్నారు.ఏటా నైరుతి రుతుపవనాల ప్రభావంతో పెద్దఎత్తున వానలు కురిసి విత్తనాలు విత్తుకునేవారు.కానీ ఈ సారి జూన్‌లో వర్షాలు కురిసినా మళ్లీ వాన జాడలేదు.దీంతో పంటకోసం పొలాలు సిద్ధం చేసినా భూమిలో తేమ లేకపోవడంతో విత్తనాలు విత్తకుండానే రైతులు వర్షం రాకకోసం ఎదురుచూస్తున్నారు.మరోవైపు సిద్ధం చేసిన భూమిలో కలుపు మొక్కలు పెరిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి తొలకరి ముందుగానే ప్రారంభమైనట్లు వాతావరణంలో మార్పులు, కనిపించినప్పటికీ రైతులకు నిరాశే ఎదురైంది.పదిరోజుల క్రితం వర్షం కురిసి మురిపించింది.

**వర్షాల కోసం రైతుల ఎదురుచూపు...** ఈ సారి తొలకరి ముందుగానే ప్రారంభమైనట్లు వాతావరణంలో మార్పులు కనిపించినప్పటికీ రైతులకు నిరాశే ఎదురైంది.పది రోజుల క్రితం వర్షం కురిసి మురిపించింది.ఆ తర్వాత ఆకాశంలో మార్పులు సంభవిస్తున్నా వర్షం కురిపించడంలో వరుణ దేవుడు దోబూచులాడుతూనే ఉన్నాడు.కాగా మృగశిర కార్తి వెళ్లిపోయింది.ఇప్పటికే చెలక భూముల్లో విత్తనాలు నాటడం పూర్తి కావాల్సింది కానీ మేఘాలు చాటుముఖం వేయడంతో అన్నదాత దిగాలు చెందుతున్నాడు.అక్కడక్కడా చిరుజల్లులు మోస్తారు వర్షం కురుస్తున్నా విత్తనాలు విత్తుకునేందుకు వీలుగా లేకపోవడంతో రైతులు వాపోతున్నారు.జిల్లావ్యాప్తంగా అక్కడక్కడా కొద్దిపాటి వర్షం కురిసినా పరిగిలో మాత్రం విత్తనాలు విత్తేంత వర్షం పడలేదు.భూములన్నీ చదును చేసి పంటల సాగుకు సిద్ధమైన రైతులు వరుణ దేవుడి కరుణకై ఆకాశాని కేసి ఎదురుచూస్తున్నారు.సకాలంలో వర్షాలు కురిస్తే ఈపాటికి విత్తనాలు విత్తడం పూర్తయ్యేదని చెబుతున్నారు.రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వర్షాలు సకాలంగా పడకపోవడంతో రైతులు ఈ సంవత్సరం వ్యవసాయం ఎలా సాగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోగులకు మేరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలి





మొదటి పేజి తరువాయి...

ఆసుపత్రిలోని మందులను పరిశీలించారు. విధులోని డాక్టర్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజన్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లుకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాదులకు సంబంధించి అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిశుభ్రతపై రోగులకు అవగాహన కల్పించాలన్నారు. రోగులకు అత్యవసర పరిస్థితులో ఓ నెగిటివ్ బ్లడ్ అవసరమతే సమాచారం అందిస్తే ఇస్తాన్నాని అన్నారు. ఐసియు,ఎస్ఎన్‌సియిలో ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి వైద్యదులు తీసుకెళ్లారు,కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నీటి సమస్యను రోగులకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశీలినలో ఆర్ఎంఓ సాయికుమార్, వైద్యలు వినత, నికిత,వైద్య సిబ్బంది ఉన్నారు.





## సెంటనరీ కాలనీలో వాహనాల తనిఖీలు



**రామగిరి, ప్రభాతవార్త :** రామగిరి మండలం సెంటనరీ కాలనీలో శనివారం రామగిరి ఎస్సై కె.సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, మంథని ప్రధాన రహదారిపై భారీగా వాహనాలను తనిఖీ చేశారు. మధ్యం తాగిన వారినీ పరీక్షించి వారికి జరిమానాలు విధించారు. అలాగే పెండింగ్ చలాన్లు ఉన్న వాహనాలను ఆపి చలాన్లు కట్టాలని వారికి తెలియజేశారు. వాహనాల తనిఖీలు హెడ్‌కానిస్టేబుల్ లకాన్, రాంబాబు, చంద్రమౌళి, అశోక్‌లతో పాటు రవి పాల్గొన్నారు. అలాగే కమాన్‌పూర్ ఆదివరాహస్వామి గేటు వద్ద హెడ్ కానిస్టేబుల్ బాపన్న ఖలీల్, రమేష్‌లు వాహనాలను తనిఖీ చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో సీఎం సహాయనిధి మంజూరైన 6చెక్కులను కాంగ్రెస్ డీసీసీ చెలుకల తిరుపతి శనివారం అబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, నిరుపేదలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరువతో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరైయ్యాయని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, సామ మోహన్‌రెడ్డి, అభిలాష్, యాదయ్య, నర్సిరెడ్డి, గండి నారాయణ, హిరోజీ, మనోజ్, శ్రీనివాస్, మల్లేశం, పంరంధం తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్ప దేవాలయంలో

## గోరింటాకు మహోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ కమిటి ఆద్వర్యంలో ప్రతియేటా ఆషాడ మాసంలో నిర్వహించే గోరింటాకు పూజ మహోత్సవాన్ని అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు భక్తులు శ్రీ గౌరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు సామూహికంగా గోరింటాకుపెట్టుకున్నారు. అయ్యప్పస్వామి, గౌరి అమ్మవార్ల అనుగ్రహం భక్తులందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అద్యక్షులు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యాక్షులు బొడిగె వెంకన్న, ఎలిగేటి రాములు, కోశాదికారి దండె సత్యానందం, సభ్యులు దండే రవిందర్, కట్ట సత్యం, పిట్టల మల్లేశం, పిట్టల సత్యం, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## అల్లిపూర్‌లో వైద్య బృందం పర్యటన

### - ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి జ్వరాలు ఎక్కువగా రావడంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో



కొందరు, కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మరికొందరు చికిత్స పొందుతున్నారు. జ్వరాలు ఎక్కువగా ఉన్నాయన్న సమాచారం మేరకు స్పందించిన వైద్య, ఆరోగ్య శాఖ శనివారం ఐదు టీములతో గ్రామంలో సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్, ఫీవర్ సర్వే చేపట్టారు. గ్రామంలో నీరు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించచి అక్కడ ఆయిల్ బాల్స్, దోమలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఫాగింగ్ చేశారు. సోమవారం గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజనల్ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, ఎంపిఓ ఫయాజ్ అలీ, ఆరోగ్య శాఖ సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, గ్రామపంచాయతీ సెక్రటరీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగరిగారి ప్రీతంను కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంకు



శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో మంజూరైన కార్పొరేషన్ రుణాలు, ఎస్సీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయనను కోరగా, సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గీసా రాజు, చలిగంటి సదయ్య, కనకం రణధీర్ తదితరులున్నారు.

## చిందం అంకారపు సునీతకు గౌరవ డాక్టరేట్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో,స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో,ఆసియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్,బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జగిత్యాల జిల్లాకు చెందిన సాహిత్య సేవ,సమాజసేవ కురాలు జానపద గేయ రచయిత గాయకురాలు చిందం అంకారపు సునీతలకు గౌరవ డాక్టరేట్‌ను స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ ఆకుల రమేష్,ప్రదాన కార్యదర్శి ఇమ్మిడశెట్టి రవీంధర్,గూడూరి చిన్నారెడ్డి విజయలక్ష్మి ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్బంగా సునీత మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ స్ఫూర్తి వలన సమాజ సేవలో సాహిత్య సేవలో మరింత బాధ్యతను పెంచిందని వారు తెలియజేశారు.సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆకుల రమేష్,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డాక్టరేట్ పొందిన సందర్బంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు,సరోజన,అయిత అనిత,కవిత,శ్రీలక్ష్మి కమల,లావణ్య,అభినందనలు తెలిపారు.

## ప్రాణం తీసిన ప్రేమ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ప్రేమ విషయంలో మనస్థాపం చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించిన గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన తుడుము శ్రీనాథ్ (24) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ నెల 10న ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామ శివారులో తుడుము శ్రీనాథ్ ప్రేమ విషయంలో మనస్థాపం చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించగా, అతన్ని చికిత్స కోసం సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా, శనివారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి తెలిపారు. మృతుని పెద్దనాన్న కొడుకు తుడుము మహేష్ ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.



## రేషన్ బియ్యం పట్టివేత.... కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మార్కండేయ కాలనీ కి చెందిన



చింతల కిరణ్ వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ బియ్యం ను కొనుగోలు చేసుకోని తన ఆటో ట్రాలీ బి.నెం. ఏపి 15 టి 3294 లో తరలిస్తుండగా అటు వైపు గస్తీకి వెళ్ళిన పోలీసులకు పై ఆటో ట్రాలీ మామిడాలపల్లి వద్ద ఎదురుకావడంతో ఏమిటని ప్రశ్నించిన పోలీసులకు రేషన్ బియ్యంను కొనుగోలు చేసుకోని సుల్తానాబాద్ కు తీసుకుపో తున్నానని చెప్పడంతో వాహనంతో పాటు వ్యక్తిని పోలీస్ స్టేషన్ కు తరలి ంచి కేసు నమోదు చేసుకోని ఎస్ఐ తోట తిరుపతి శనివారం తెలిపారు.

## జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా మంచాల కృష్ణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలో స్థానిక విరూపాక్షి గార్డెన్‌లో జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.జగిత్యాల జిల్లాలో నూతనంగా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఎన్నుకోగా,ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్జర్వర్‌గా రాష్ట్ర ఉపాధ్యాక్షులు బాడి బిల్డింగ్ అసోసియేషన్ హాజరయ్యారు.జిల్లా బాడి బిల్డింగ్ బాడీ మెంబర్స్ జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా మంచాల కృష్ణను ఎన్నుకున్నారు.జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ ఎ.శైలేందర్‌రెడ్డి ఉపాద్యాక్షులుగా జి.భీమయ్య,ఎ.చిన్న గంగారాం ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు జాయింట్ సెక్రెటరీగా ఎస్.రమేష్‌వి.శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా పి.నరేష్,ఎస్ కె.శంషుద్దీన్‌ను నూతనంగా బాడీ బిల్డింగ్ అసోసియేషన్‌లో మెంబర్స్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో జగిత్యాలలో జిల్లా బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకున్నామని చైర్మన్ మంచాల కృష్ణ జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ కాంపిటీషన్‌కు కావాల్సిన సహాయ,సహకారాలు అందిస్తారని తెలిపారు.కావున జగిత్యాల జిల్లాలోని ప్రతి జిమ్ నుండి బాడీ బిల్డర్స్ అందరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.విరూపాక్షి గార్డెన్‌లో నూతనంగా ఎన్నుకోబడ్డ సభ్యులు మొక్కలు నాటారు.



# నేరాలు-దారుణాలు

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

### - మరో ఇద్దరు పరారీలో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ రవి ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్



రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్‌లతో పేకాట స్థావరంపై శనివారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులను పట్టుకోగా, మరో ఇద్దరు పరారీ అయ్యారు. వీరి వద్ద నుంచి 17,200 రూపాయల నగదు, 4 మొబైల్ ఫోన్స్, 2 బైక్స్, ఒక ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడ్డ వారిలో ఎండి.బషీర్, ఆళ్లకుంట రమేష్, శ్రీనివాస్, పుట్నూరీలు, దుస్సా నరేష్, చింత మణికాంత, తమ్మిశెట్టి మహేష్‌లు ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న వారిలో దరంగుల రవి, నరేష్‌లున్నట్లు తెలిపారు. వీరిని రామగుండం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు.

## వీధి సింహాల బీభత్సం

### - శునకాల దాడిలో రెండు దూడలు మృతి

### - ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘటన

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలో వీధి సింహాలు బీభత్సం సృష్టించాయి. మండల కేంద్రానికి చెందిన బండి శ్రీకాంత్, మహేష్ అనే రైతుల దూడలపై శనివారం వేకువజామున శునకాల మంద దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో రెండు దూడలు మృతి చెందాయి. ఉదయాన్నే శునకాల మందల దూడలపై దాడికి పాల్పడటంతో బర్రెలు, దూడల అరుపులు వారు అక్కడికి చేరుకొని చూసే సరికే రెండు దూడలు మృతి చెందాయి. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో చాలా వరకు ఇలాంటి ఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కుక్కల బెడదను అరికట్టడం లేదని రైతులు శ్రీకాంత్, మహేష్ మండిపడ్డారు. గతంలో కూడా గ్రామాలలో గొర్రెల మందలపై దాడులు చేయగా బాధితులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వీధి సింహాల బెడదకు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపై ఒంటరిగా వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగామారింది. చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేసిన సంఘటనలు కూడా గతంలో ఉన్నాయి. గల్లీల్లో, రోడ్లపై, మాంసపు దుకాణాల వద్ద కుక్కలు గుంపులు గుంపులుగా చేరి ఉండటంతో అటుగా వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. అంతేగాకుండా మాంసం దుకాణాల వద్ద ఉండే కుక్కలు ఆ మాంసం ముక్కలు తీసుకొని మరింత కౄరంగా తయారవుతున్నాయి. ఇక ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కుక్కల గుంపు వెంబడిస్తూ దాడికి పాల్పడుతున్నాయి. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అంతేగాకుండా రైతుల పొలాల వద్ద కూడా ఇదే పరిస్థితి ఉంది. రాత్రి వేళల్లో గ్రామాల్లో పొలాల వద్ద కూడా కుక్కలు గుంపులు గుంపులుగా ఉండటంతో రైతులు అటుగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# విచక్షణ కోల్పోతూ విమర్శలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని ఆలయాల అభివృద్ధి, పలు వసతుల కల్పన గురించి టీటీడీ ఆలయం నుండి ప్రొసిడింగ్స్ వస్తే వాటిలో కొన్నింటిని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సంబంధిత వ్యక్తులకు అందించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ విచక్షణ కోల్పోయి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎమె మ్మెల్యే సంజయ్‌కుమార్ నాన్న టీటీడీ బోర్డు మెంబర్ ఉండే, రెండు స ంవత్సరాల క్రితం ప్రదిపాదనలు పంపడం జరిగిందని, ఇవాళ నిధులు మంజూరీ కావడానికి కారణం మేమే అని డప్పు కొట్టుకోవడం ఎంటన్నారు. ప్రొసిడింగ్స్ పంపిణీ అంశంపై కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేశారని అంటున్నారు కదా, మీకు నిజంగా ఆలయాల మీద, ప్రజాసంక్షేమం మీద దృష్టి ఉంటే నిరూపయోగంగా ఉన్న మెట్‌పల్లి, కోరుట్ల టీటీడీ కళ్యాణ మండపాలను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. మీ నాన్న అసమర్థతతో చక్కెర ఫ్యాక్టరీ మూతపడిందని, మీ కుటుంబానికి కమీషన్లు ఇవ్వలేక ఎన్నో పనులకు గుత్తేదారులు దొరకలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి శంకర్, నాయకులు తోట గంగాధర్, ముక్కెర లింబాద్రి, రిజ్వాన్, గంగనర్స య్య, సుధీర్, జనార్దన్, వెంకటేష్, లక్ష్మణ్, నరేష్, గంగాధర్, రసూల్, రాజం, నర్స య్య, అజయ్, రమేష్, వెంకటి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# 80సీ పరిమితిని ఐదులక్షలకు పెంచండి

**కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త**

వ్యక్తిగత ఆదాయపు పన్ను విషయంలో మధ్యతరగతి ప్రజలకు, శాలరీడ్ ఎంప్లాయిస్‌కు మోడీ ప్రభుత్వం 80సీ పరిమితిని ఐదులక్షలకు పెంచి సముచిత న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్‌కుమార్, స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ గంగుల రణదీర్‌లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఈనెల రెగ్యూలర్ బడ్జెట్‌లో ఊరట కలిగించాలన్నారు. 80సీ పరిమితి దేశంలో ఉన్న కోట్లాది మధ్యతరగతి వేతన జీవుల పొదుపును, ఇన్సూరెన్స్‌ను ప్రోత్సహిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని టీఆర్టీఎఫ్ ప్రతినిధులు ఆశాభావ ం వ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను చట్టం 1961సెక్షన్ 80సీ పరిమితి పెంపు, ఇన్కమ్ టాక్స్ స్లాబుల సవరణపై కోటా ్లదిమంది మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయపు చెల్లింపుదారులు కోటి ఆశలు పెట్టుకునా ్నరని, మోడీ ప్రభుత్వం వీరిని పరిగణలోకి తీసుకో వాలన్నారు. ఈ సమావే శంలో టీఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు తుంగూరి రమేష్, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, విజయ్ ఆనంద్‌రావు, తూడూరి సతీష్‌గౌడ్, కోరుట్ల రాజ్‌కుమార్, మంచికట్ల లక్ష్మీకాంత్, బేతి సాయికృష్ణ, సిరాజ్, రాంప్రసాద్, గంగాధర్, సత్యనారాయణ, మూర్తి, భూమేశ్వర్ పాల్గొన్నారు.



# జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల, ప్రభాతవార్త**

జాతీయ స్థాయి సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ఉద్యమకారుడు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ, అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ జాతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాద్ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అవార్డు అందుకున్న భాస్కర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల నుండి ప్రజా ఉద్యమాల జీవన ప్రయాణంలో మరుపురాని జ్ఞాపకంగా ఈ జాతీయ సేవారత్న అవార్డు రావడం మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. స్ఫూర్తి సర్వీసెల్ సొసైటీ ఇండియా ఎన్జీఓ సంస్థ చైర్మెన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.




# మురళి కుటుంబానికి పరామార్శ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ సంఘ నాయకులు పొట్ట మురళి అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. మురళి మృతి చెందాడని తెలియడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన నివసానికి వెళ్లి ఘన నివాళులర్పించారు. ఆయన వెంట ఆల్‌ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు బలిజ రాజరెడ్డి, ఉయ్యాల నర్స య్య, మగ్గిడి వెంకటనర్స య్య, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణప్రసాద్, సామల్ల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, ఉయ్యాల శేఖర్, పొట్ట సురేందర్ తదతరులున్నారు.



# మృతుడి కుటుంబానికి సాయం

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

మండలంలోని వెంగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అంగోతు ఈర్య అనారోగ్యంతో మృతి చెందగా దహన సంస్కార ఖర్చుల కొరకు ఆ గ్రామస్తుల కొందరు తమ వంతు సాయమందించారు. గ్రామానికి చెందిన కుందూరు శోభన్‌రెడ్డి, కట్ల విష్ణుల ఆధ్వర్యంలో వారి బృందం కలిసి రూ.7వేలను శనివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని దుర్గయ్యచ బొడ్డు సూర్యనారాయణ, టి రాఘవరెడ్డి, ఎ యాదగిరి, చక్ర, మంగీలాల్, సాయిలు, బిక్కు, సంతోష్ పాల్గొన్నారు.


# మృతుడి కుటుంబానికి సాయం

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

మండలంలోని వెంగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అంగోతు ఈర్య అనారోగ్యంతో మృతి చెందగా దహన సంస్కార ఖర్చుల కొరకు ఆ గ్రామస్తుల కొందరు తమ వంతు సాయమందించారు. గ్రామానికి చెందిన కుందూరు శోభన్‌రెడ్డి, కట్ల విష్ణుల ఆధ్వర్యంలో వారి బృందం కలిసి రూ.7వేలను శనివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని దుర్గయ్యచ బొడ్డు సూర్యనారాయణ, టి రాఘవరెడ్డి, ఎ యాదగిరి, చక్ర, మంగీలాల్, సాయిలు, బిక్కు, సంతోష్ పాల్గొన్నారు.


# కోరుట్ల వార్త



# సభ్యత్వం ఏకగ్రీవంగా రద్దు చేసుకున్న అంగన్‌వాడి టీచర్లు,అయాలు

**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:**

ఐసిడీఎస్ మెట్‌పల్లి ప్రాజెక్ట్ పరిధిలోని ఎఐటియుసి యూనియన్ సభ్యత్వ రద్దును కోరుట్ల మండల రూరల్‌కు సంబంధించిన అంగన్‌వాడి టీచర్లు,అయాలు,యూనియన్ సభ్యత్వం ఏకగ్రీవంగా రద్దు నిర్ణయించుకన్నట్ల ప్రకటనలో తెలిపారు.

# చెట్లే మానవ మనుగడకు ఆధారం...

**- చెట్లను నాటుట సామాజిక బాధ్యత**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

అభివృద్ధి పేర సమాజంలో చెట్లను నరికివేస్తున్నారని, ఇది మానవ మనుగడకే ముప్పు అని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం రోజున నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చెట్లను నాటడం ప్రతి పౌరుని బాధ్యతగా స్వీకరించాలని ఆయన ప్రజలను కోరారు. చెట్ల నరికివేత ఆపాలని, నరుక్కుంటూ పోతే దాని పర్యావసనం 30 ఏళ్ల తర్వాత కనబడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెట్లు లేకపోతే కాలుష్యం పెరిగి మానవ జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. పట్టణాల్లో చెట్ల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల 2019లో వచ్చిన కరోనా మహమ్మారి పట్టణ ప్రాంతాల్లోనే దాన్ని ప్రభావాన్ని ఎక్కువగా చూపించిందని, గ్రామాల్లో దాని ప్రభావం లేకుండా పోయిందని ఆయన అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చెట్లను నాటే కార్యక్రమాన్ని తీసుకొని ఒక మహత్తర కార్యక్రమం చేపట్టారని ఆయనను కొనియాడారు. జిల్లా పరిధిలో 2వేల చెట్లు నాటడానికి వారు పూనుకున్నారని, చెట్ల వలన నీడ, గాలి, పండ్లు అందరికీ ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెట్లు మానవులకే కాక పక్షులకు, కోతులకు అనేక రకాలుగా ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం ఎందుకు పనికి రాని చెట్లను నాటి వాటిని మనకు గుది బండగా మిల్చిందని, ఆ చెట్ల వల్ల కార్బన్ మోనాక్సైడ్ గాలిలో ఎక్కువ శాతం పెరుగుతుందని, భూగర్భ జలాలను అధికంగా పీల్చుకుంటాయని పేర్కొంటూ జిల్లా ఎస్పీ నాటే చెట్లు మానవులకే ఉపయోగపడే చెట్లు నాటిస్తున్నారని అభినందించారు. పోలీస్ గ్రౌండ్‌లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలనుకున్నానని, కానీ ఎస్పీ చెట్లను నాటించడం వల్ల మిగిలిన కొద్దిపాటి గ్రౌండ్‌లోనైనా పోలీసులు ఫుట్ బాల్ క్రీడను ప్రాక్టీస్ చేయాలని, తద్వారా వారిలో ఫిట్నెస్ జిల్లా ఎస్పీ ఫిట్నెస్ ఎలా ఉందో అలా మారుతుందని పోలీసులకు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం అనేది చేయాలని సూచించారు. భవనాలు కట్టాలని అభివృద్ధి పేర ఉన్న చెట్లను నరికివేస్తున్నారని, ఆ ప్రభావం వల్ల బావితరాల జీవితాలు దెబ్బతింటాయని, చెట్ల పెంపకం తక్కువైతే మన జీవన ప్రమాణంలో ఆరోగ్యపరమైన మార్పులు చోటు చేసుకుంటాయని, డయాబెటిస్, క్యాన్సర్ వంటి రోగాలు అధికమవుతాయని ఎస్పీ పేర్కొన్నారు. అధికంగా చెట్లు నాటడం వల్ల ముందు తరాల వారికి లాభం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సిఐ మొగిలి, ఇల్లంతకుంట ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.వెంకట రమణా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాఘవ రెడ్డి, పసుల వెంకటి, అనంతగిరి వినయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి గుడిసెల ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసిలు తీగల పుష్పలత, నాగయ్య, కరివేద స్వప్న, కరుణాకర్ రెడ్డి, ఇల్లంతకుంట పాక్స్ చైర్మన్ రొడ్ల తిరుపతి రెడ్డి, మండల ఫిషరీస్ అధ్యక్షుడు జెట్టి మల్లేశం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి.జమాల్, కేశవరెడ్డి, కే.భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యం, డిసిసి అధ్యక్షుడు బాల పోచయ్య, ఒగ్గు రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



# జూన్ 25 రాజ్యాంగ హత్య దినం

**కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు.భారత్ సురక్ష సమితి జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.సీనియర్ నాయకులు పుప్పాల సత్యనారాయణ అక్కినపెల్లి కాశీనాథం మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ విధించిన జూన్ 25వ తేదిని రాజ్యాంగ హత్య దినంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని భారత సురక్ష సమితి నాయకులు అన్నారు.1971లో జరిగిన ఎన్నికల్లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందంటూ అలహాబాద్ కోర్టులో ఇందిరాగాంధీ ప్రత్యర్థి రాజ్ నారాయణ కేసు వేయగా ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా కోర్టు తీర్పునిచ్చిందన్నారు.తన పదవిని కాపాడుకునేందుకు ఇందిరాగాంధీ 1975 జూన్ 24వ తేది అర్ధరాత్రి దేశంలో ఎమర్జెన్సీని విధించిందన్నారు.మీడియా గొంతు నొక్కి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఆ చీకటి రోజులను ఇందిరాగాంధీ చేసిన దురాగతాలను గుర్తుచేసుకోవడం కోసం రాజ్యాంగ హత్య దినంగా కేంద్రం హోం మంత్రి అమిత్ షా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేయడం సంతోషకరమన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో రూపొందించిన రాజ్యాంగం ఎవరి పాలనలో ఇష్టానుసారంగా మార్చబడ్డదనే విషయాన్ని నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ హత్య దినంను జరిపేందుకు నిశ్చయించిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్ రాజు,సీనియర్ నాయకులు పుప్పాల సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీనాథం,జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, నరేందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్‌రెడ్డి,గాదాసు భూమన్న,బాశెట్టి దుబ్బరాజం ,సంపత్‌రావు,బోగ దేవన్న,పాల్గొన్నారు.




# జగిత్యాల వార్త

## సహకార శాఖ బదిలీల ప్రక్రియలో తీవ్ర జాప్యం

**తెలంగాణ సహకార శాఖ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎండి అసద్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

సహకార శాఖ బదిలీల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరగడం సరికాదని తెలంగాణ సహకార శాఖ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎండి అసద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా అసద్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వుల జివో యంయస్ నం 80 ఫైనాన్స్ శాఖ తేది 03.07.2024 ప్రకారం నిర్దేశించిన కాల మానాన్ని అనుసరించి డైరెక్టర్ సహకార శాఖ,హైదరాబాద్ తేది 30.06.2024 నాటికి నాలుగు సంవత్సరాల పైబడి ఒకే స్థానంలో పనిచేస్తున్నారు.ఉద్యోగుల సీనియారిటీ జాబితాను తయారు చేసి అన్ని జిల్లా కార్యాలయాల నోటీస్ బోర్డు యందు పెట్టి బదిలీ కోరుకునే వారి స్థానాలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.కానీ రాష్ట్ర సహకార శాఖలో మాత్రం ఈ విషయంలో పూర్తిగా విఫలమైందని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.ఈ పరిస్థితికి కారణమైన జి.శ్రీనివాస్‌రావు,అడిషనల్ రిజిస్ట్రార్ పై తగు చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరుతున్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**ఎస్సై చిర్ర సతీష్ కుమార్**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ కుమార్ అన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల పరిధిలోని చిల్వాకోడూర్‌లో పోలీస్ కళాబృందం చేత శుక్రవారం రాత్రి నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఎజెంట్‌లు మోసాలు,సైబర్ నేరాలు,గంజాయి నివారణ,మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్సై మాట్లా డుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు.సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.ఈ మద్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని,ఎవరైనా మోసపోయి నట్లయితే 1930 నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు.గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని,తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ప్రభుత్వం పోలీస్ తరపున అన్ని విధాల సహాయకారులు ఉంటాయని అన్నారు.తాగి డ్రైవింగ్ చేయవద్దని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని,హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు .గ్రామంలో అనుమానస్పద వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు. మంత్రాలు, మూఢనమ్మకాలు నమ్మవద్దని,గ్రామాల్లో ఏమైనా సమస్య ఉంటే 100కు ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్,కానిస్టేబుల్ వేణు,హోంగార్డులు శ్రీనివాస్,తిరుపతి,పోలీస్ సిబ్బంది,పోలీస్ కళాబృందం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# గుల్లకోటలో 75వ వన మహోత్సవ సందర్బంగా ఈట చెట్లు మొక్కలు నాటడం

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సూపరిటెండ్ ఆదేశాల మేరకు ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుల్లకోట గ్రామంలో ఈతచెట్ల మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ మహేంద్రసింగ్,సిబ్బంది గంగాధర్,జలపతి,దుర్గాప్రసాద్,రజిత పాల్గొన్నారు.గుల్లకోట గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం ఉపాధ్యక్షులు అంజయ్య,సభ్యులు గొల్లపల్లి శంకరయ్య,బుర్ర శ్రీను,పాకాల అశోక్,గొల్లపల్లి అంజిగౌడ్,గొల్లపల్లి నరేష్,బిసకోని గంగన్న,పాల్గొన్నారని ఎక్సైజ్ సిఐ టి.మహేంద్రసింగ్ తెలిపారు



# బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**నాన్ జాయినింగ్,ఓవర్ లెఫ్ట్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి**

**టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర పాధ్యాక్షులు జంగయ్య పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ఎల్ఎల్ గార్డెన్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆఫీస్ బేరన్స్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జంగయ్య మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని నాన్ జాయినింగ్ లెఫ్ట్ ఓవర్ పోస్టులు వెంటనే అర్హత గల ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని,వీలయినంత తొందరగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి విద్యార్థులకు జరిగే నష్టాన్ని పూరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీరుకోవెల శ్యామ్‌సుందర్,అంబటి భూమేశ్వర్,ఉపాధ్యాక్షులు దా.టి శ్రీనివాస్,కోశాధికారి మానుపాటి బన్నా,కార్యదర్శులు తులసి ఆగమయ్య, పైవి.ప్రసాద్,శ్రీధర్,మొలుగురి నరేష్,కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ కొండ్ర అనిల్‌కుమార్,బల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.




# విద్య,ఆధ్యాత్మిక తరంగాలలో డాక్టరేట్ అందుకున్న జగిత్యాల జిల్లా వాసి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం హైదరాబాద్‌లో శనివారం ఆసియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటి నుండి నక్క రాజు డాక్టరేట్ పొందాడు.విద్య,ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన శుభ సందర్భంలో డాక్టర్ అవార్డు గ్రహీత శ్రీగ్లోబల్ హైస్కూల్ బుగ్గారం కరస్పాండెంట్ నక్క రాజును పలువురు పెద్దలు విద్యావంతులు మేధావులు మిత్రులు,శ్రేయోభిలాషులు అభినందించారు.




# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణానికి చెందిన వ్యాపారి అనంతుల సంపత్(50) అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్,అడ్వకేట్ మహేంధర్,జిల్లా అధికారి డా.నరేష్,డా.శశి నాయకులు పాల్గొన్నారు.



## మండల సర్వాయి పాపన్న అధ్యక్షునిగా సమ్మయ్య

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకులు తిప్పని సమ్మయ్య గౌడ్ గీత కార్మిక



సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ శనివారం తెలిపారు. జిల్లా అధ్యక్షుని సమక్షంలో మండలంలోని గీత కార్మికులంతా సమావేశం మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులు రమేష్, మొగిళి, సదానందం, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా ఎల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన సమ్మయ్య మాట్లాడుతూ... గౌడ కులస్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ స్థలం పరిశీలించిన ఇంచార్జి డిఎం

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో శనివారం ఆర్టీసీ బస్టాండ్



స్థలాన్ని డిఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారసంతకు వెళ్ళేదారిలో మార్కెట్ యార్డ్ కాంపౌండ్ కు ఆనుకోని ఉన్న ఖాళీ స్థలంలో కేశవపట్నం గ్రామపంచాయతీ సిబ్బంది ఖాళీస్థలంలో ప్రజలు వారసంతాకు వెళ్ళేందుకు మట్టిని పోయగా ఆ స్థలాన్ని పరిశీలించారు. పై అధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సూపరిండెంట్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**

కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి అమ్మవారి ఆలయ మూడవ వార్షికోత్సవంలో భాగంగా జరుగుతున్న ఉత్సవాలలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఇల్లెందుల సత్యనారాయణ (సైంటిఫిక్ ఆఫీసర్)అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి పదవీ




విరమణ చేసిన సందర్భంగా ఆయన మిత్రులు పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో కళాశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. కాగా ఇల్లెందుల సత్యనారాయణ హైదరాబాద్‌లో ఎన్ పి సి ఐ ఎల్‌లో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌గా ఇటీవల రిటైర్మెంట్ అయినందున శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, డైరెక్టర్ బండారు కమలాకర్ రావు, ప్రిన్సిపాల్ కెవి సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, రాజపాల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాకల్‌దేవ్‌పల్లి స్పెషల్ ఆఫీసర్ ఉమాపతి అన్నారు. శనివారం గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.



ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెంది అని కాటు వేయడం ద్వారా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవి,ఏఎన్ఎం అమృత,అంగన్వాడి కార్యకర్త ఓదేశ్వరి,కార్యదర్శి ఆశాలు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీలుగ సాగుతో అధిక పంట దిగుబడి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

వ్యవసాయ వరి పొలాలు దున్నే ముందు జీలుగ విత్తనాలు అలకడం వల్ల పంట దిగుబడి అధికంగా వస్తుందని వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. జీలుగ సాగు చేసి, పచ్చి రొట్ట ఎరువుగా మండల రైతాంగం ఉపయోగిస్తారు. వ్యవసాయ పొలం దుక్కులు దున్నే ముందు జీలుగ విత్తనాలు సాగు చేసి పెరిగిన తర్వాత దుక్కులు కలియ దున్నుతారు. ఈ విధంగా చేయడం వల్ల పంట దిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశాభావం. అంతేగాకుండా చౌడు భూములు వాటి క్షారత కొల్పోయి మంచి భూములుగా మెరుగవుతాయని వ్యవసాయాధికారి పేర్కొన్నారు. జీలుగ సాగు చేయడం వల్ల భూమిలో నత్రజని కర్బన శాతం కాలుష్యం పెంపొందుతాయని, తద్వారా వేసిన పంట అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారి పేర్కొన్నారు. రైతులు రెండున్నర ఎకరాల భూమికి గాను 30 కిలోల జీలుగ విత్తనాలు 1116 రూపాయలు సబ్సిడీ పోను చెల్లించి విత్తనాలు తీసుకున్నారని వ్యవసాయాధికారి పేర్కొన్నారు. వరి సాగు చేసే ప్రతి రైతు పంట పొలాలు కోసి అనంతరమే జీలుగు విత్తనాలు బీడు భూములలో చల్లినట్టు ఉంటే దుక్కులు దున్నె సమయానికి ఏపుగా ఎదుగుతుందని మండల వ్యవసాయాధికారి పేర్కొన్నారు. జీలుగు సాగుతో అధిక లాభాలు ఉన్నందున ప్రతి రైతు జీలుగ విత్తనాలు తమ పొలాల్లో విత్తాలని ఆయన పేర్కొన్నారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పక్షాన నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలం జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆరెపల్లి గ్రామంలో నిర్మించిన ఎరువుల గోదామును శనివారం ఆయన ప్రారంభించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.వరి దాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయించడం జరిగిందని పేర్కొన్నారు.రైతులకు వ్యవసాయ సాగు విషయంలో అన్ని రకాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వంలో పాలకులు చేసిన అనేక పొరపాట్లతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు.అంతకుముందు మండలంలోని దొనూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల చెరువును అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధితో కలిసి పరిశీలించారు.చెరువు అభివృద్ధి పనులు గురించి అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో జైన సహకార సంఘం అధ్యక్షుడు సొల్ల నరేష్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు వేముల రాజేష్,కుంట సుధాకర్,సురేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కరీంనగర్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లుగా ఎండి సమివోద్దిన్ మంగి రవీంధర్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆశీస్సులతో డైరెక్టర్స్‌గా నియమించబడడంతో శనివారం రోజున ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్షిద్ బాయ్,మున్ను బాయ్‌సాయిద్ బాయ్,సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- వ్యవసాయం చేసే రైతుకు మాత్రమే రైతు భరోసా - రైతుల అభిప్రాయం మేరకే నిర్ణయం**

**- ఆగస్టు 15లోగా రెండు లక్షల రైతు రుణ మాఫీ - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మీమల్లారెడ్డి పంక్షన్ హాల్‌లో ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన 117 మంది లబ్ధిదారులకు, వీర్నపల్లికి 34 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు మంజూరు కాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు రాష్ట్రం కోసం పని చేస్తున్నారని, 7లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న తెలంగాణను గాడిలో పెట్టడానికి సాయశక్తులకృషి చేస్తున్నారని, ప్రభుత్వం కుదురుకోవడానికి కొంత సమయం పడుతుందని, ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు. నిరుపేదలకు సహాయం అందించాలనే సదుద్దేశ్యంతోనే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. నిరుపేదల కుటుంబాలకు భరోసా కల్పించడం కోసం రాజీవ్ ఆరోగయ శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశ పెట్టిందని, దీని వల్ల ఆపరేషన్ల కోసం అప్పులు చేసుకొని వీధి పాలు కాకుండా ఉండేందుకు ఆరోగ్యశ్రీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.రెండు లక్షలున్న ఈ పథకాన్ని 10లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. జీరో బిల్లు రావడం లేదని ఆందోళన పడాల్సిన అవసరం లేదని, 200 యూనిట్ల లోపు అర్హులైన వారి అందరికీ ఈ పథకం అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ పథకం కింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఒక్కొక్క లబ్ధిదారునికి 5లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఏక కాలంలో లక్షల రూపాయల రుణ మాఫీ చేసి, రైతులందరికీ కొత్త రుణాలు తీసుకునే విధంగా రూపకల్పన చేసి పాసు బుక్కులు రైతులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. మంత్రి మండలిలో ఏకగ్రీవ తీర్మాణం తీసుకొని ఆగస్టు 15లోగా 2లక్షల రుణ మాఫీ ఏకకాలంలో చేయబోతున్నామని అన్నారు. రైతు బంధును రైతు భరోసాగా మార్చుడంజరిగిందని, మంత్రి మండలి ఉప సంఘం రాష్ట్రంలో రైతుల అభిప్రాయాలను సేకరించి విధి విధానాలను రూపొందించి రైతుల పెట్టుబడి సహాయం దున్నే వాడికి భూమి అన్నట్లుగా వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గడ్డం నర్సయ్య, తహశీల్దార్ బోయిని రామచంద్రన్, వీర్నపల్లి డిప్యూటీ తహశీల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్ యాదవ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాహెబ్, షేక్ గౌస్ బాయి, పందిళ్ల లింగం గౌడ్, గిరిధర్ రెడ్డి, మేడిపల్లి సదానందం, శ్రీనివాస్ రెడ్డి, కొండాపురం బాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కొత్తపల్లి దేవయ్య, గుర్రం రాములు, బండారి బాల్ రెడ్డి, నందికిషన్, నర్సయ్య, సూడిది రాజేందర్, బానోతు రాజు నాయక్ తదితరులున్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే పేదల జీవితాల్లో వెలుగులు

**- ప్రజల సంక్షేమమే రాష్ట ప్రభుత్వ ధ్యేయం**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- తంగళ్ళపల్లిలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రాజా ప్రపుల్లా రెడ్డి పంక్షన్ హాల్‌లో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి రూపంలో సుమారు మండలంలో 178 మందికి కోటి 80లక్షల రూపాయల వరకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీని ఐదు లక్షల నుంచి, పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి పాటు పడుతున్నట్లు తెలిపారు. రైతును రాజును చేయడానికి ప్రభుత్వం ఆగస్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తూ పేదల ఇండ్లలో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి, వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్, ఫ్యాక్స్ చైర్మన్లు కోడూరు భాస్కర్ గౌడ్, బండి దేవదాస్, మాజీ జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి, తహశీల్దార్ వెంకట లక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, కాంగ్రెస్ నాయకులు వైద్య శివ ప్రసాద్, గడ్డం నర్సయ్య, లింగాల భూపతి, బైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, నేరెళ్ల నరసింగం, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మోర లక్ష్మిరాజం, జూపల్లి రాజేశ్వర రావు, పొన్నం లక్ష్మణ్, గుగ్గిళ్ల శ్రీకాంత్, కటకం రాజు, పెద్దూరు తిరుపతి, మునిగల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, మందాటి తిరుపతి యాదవ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, జలంధర్ రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, భరత్, చోటు, ఆరెపల్లి బాలు, పరశు రాములు, సుద్దాల శ్రీనివాస్, హమీద్, మహిళా నాయకురాల్లు కామిని వనిత, హారిక రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# అనారోగ్యంతో కన్నుమూసిన పోలీస్ జాగిలం ట్యాంగో

**- పుష్ప గుచ్ఛాలు వేసి నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

గత 8 సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న జర్మన్ షెఫర్డ్ సంతతికి చెందిన పోలీసు జాగిలం ట్యాంగో అనారోగ్యంతో శనివారం మరణించింది. జిల్లా పోలీస్ హెడ్



క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీసు అధికారులు పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్‌తో కలిసి ట్యాంగోపె పుష్పగుచ్ఛాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ట్యాంగో గత 8సంవత్సరాల నుంచి జిల్లాలో 15 హత్య కేసులలో, 84



దొంగతనాలలో మొత్తం 99 కేసులలో నిందితులను గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించిందని కొనియాడారు. 2018వ సంవత్సరంలో ట్యాంగో తన హ్యాండ్లర్ లక్ష్మణ్‌తోపాటుగా ఎనిమిది నెలల పాటు ఐఐటిఎ మొయినాబాద్‌లో బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని, జిల్లాకు కేటాయించబడగా, జిల్లాలో 8 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు. ట్యాంగో సేవలు మరువలేనివని సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు యాదగిరి, మధూకర్, రమేష్, పోలీస్ జాగిలం హ్యాండ్లర్ లక్ష్మణ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో వన మహోత్సవం

**- మొక్కలు నాటిన సిఐ మొగిలి, ఎస్ఐ సుధాకర్**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వన మహోత్సవంలో భాగంగా సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఎస్ఐ సుధాకర్‌లు శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వివిధ రకాల పండ్ల మొక్కలు, పచ్చని చెట్లను స్టేషన్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నాటడం జరిగిందని పేర్కొన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, మానవాళి మనుగడకు చెట్లు ఎంతగానో దోహద పడుతాయని అన ఆనరు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చెరువు కట్టను కబ్జా చేసి సాగు చేస్తున్న వైనం





- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు - రైతుల ఆందోళన

**మంథని రూరల్, ప్రభాతవార్త:** ప్రజలకు ఉపయోగపడే చెరువు, రైతులకు సాగునీటిని అందించే చెరువు కట్టను వదిలేయకుండా ఏకంగా చెరువు కట్టను కబ్జా చేసి సాగు చేస్తున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో గల బిట్టుపల్లి పెద్ద చెరువు విస్తీర్ణం 217 ఎకరాలు సర్వే నెంబర్ 116లోని చెరువు కట్టను కబ్జా చేస్తున్నారని బిట్టుపల్లి గ్రామంలోని రైతులు శనివారం ఉదయం ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన ముత్తినేని స్వామి, ఆకుతోట రాజయ్య, బిట్టుపల్లి గ్రామానికి చెందిన మాధవ రావు, కిష్టయ్య, పోగుల శంకరయ్య అనే నలుగురు వ్యక్తులు చెరువు కట్టను కబ్జా చేసి, చెరువు కింద రైతులకు పోవడానికి దారి లేకుండా చేసి చెరువు కట్ట భూమి మాది మాకు పట్టా ఉందని సమాధానం చెబుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రావికంటి అరవింద్ అనే వ్యక్తి దగ్గర కేవలం పట్టాను కొనుక్కొని చెరువు కట్ట భూమిని కబ్జా చేసి, సాగు చేస్తూ పట్టా మాకు ఉందని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు గత 80 సంవత్సరాల నుంచి ఇదే కట్ట మీద నుంచి వెళ్తున్నామని రైతులు చెబుతున్నారు. బిట్టుపల్లి పెద్ద చెరువు కింద సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఉందని, కట్ట లేకుండా చెరువు ఎలా ఆగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని మంథని ఎస్ఐ వెంకట కృష్ణ తమ సిబ్బందితో కలిసి సందర్శించారు.

**చెరువు కట్టను కబ్జా చేశారని మంథని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా...**

బిట్టుపల్లి పెద్ద చెరువు కట్టను నలుగురు కబ్జా చేశారని గ్రామ రైతులు మంథని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాకు దిగారు. రైతులు తమకు న్యాయం చేయాలని తెలిపారు. సంఘటన స్థలానికి మంథని పోలీసులు చేరుకొని రైతులను ధర్నా ఆపాలని చెప్పడంతో కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్, రెవెన్యూ అధికారులు వచ్చే వరకు ధర్నాను కొనసాగిస్తామని రైతులు రాస్తారోకో కొనసాగించారు. అధికారులు చెరువు కట్టను కాపాడాలని అన్నారు. కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి మంథని ఎస్ఐ వెంకట కృష్ణ చేరుకొని ఈ రోజు సెలవు దినం కావడంతో అధికారులు అందుబాటులో లేరని, ధర్నా చేయడంతో వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని రెవెన్యూ ఐబి అధికారులు మాకు ఫిర్యాదు చేస్తే కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేర్చుతాం

- వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేర్చుతామని మెదక్ ఎంపీ రఘునందన్ అన్నారు. శనివారం స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించి, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు పాటు పడతానని అన్నారు. ప్రసాదం స్కీంలో చేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల జీవన ప్రమాణాలు పెంచే విధంగా వేతనాలు ఉంటాయి





- హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అ సంఘటిత కార్మికులు ఉద్యోగుల జీత భత్యాలు, వారి జీవన ప్రమాణాలు పెంచే విధంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కనీస వేతన సహాల మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో భాగంగా మనం ఏ విధంగా అయితే నీళ్లు, నిధులు నియామకాల కోసం పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో మన స్వప్నాలు గడిచిన 10 సంవత్సరాలుగా నెరవేరలేదని, ఏ ఒక్క రంగానికి మేలు జరిగిన పాపాన పోలేదని అన్నారు. అవుట్ సోర్సింగ్ జీతాల కోసం ఇలా ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకొనే పరిస్థితి వస్తదని ఎప్పుడూ అనుకోలేదని, ఎందుకంటే పెరుగుతున్న లేదా మారుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా జీత భత్యాలు ఉండాలని, గత పది సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ జీతాల పెంపుదల జరగలేదని, దీనికి ప్రధాన కారణం పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు ప్రభుత్వం మీద ఆజమాయిషీ చేసి వాళ్లు ధనవంతులుగా ఎదిగి చిన్న చిన్న కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేసుకునే వారి జీవితాలతో చెలగాట మాడుతూ శ్రమదోపిడీ చేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక వేత్తలతో గత ప్రభుత్వం కుమ్మక్కై కార్మిక సంఘాలు లేకుండా చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని, ఉదాహరణకు తెలంగాణలో ఆర్టీసీలో కార్మిక సంఘాన్ని లేకుండా చేసి ఆర్టీసీ సంస్థని, కార్మికులను నిర్వీర్యం చేసిందని, రాష్ట్రంలో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కష్టపడి పని చేస్తేనే వారి శ్రమద్వారా ఈ పెద్ద పెద్ద పెట్టుబడి దారులు పెత్తనం చేస్తూ మేము క్యాపిటలిస్ట్ అని గల్లాలు ఎగురవేస్తూ గొప్ప జీవితాలను అనుభవిస్తున్నారని, కానీ ఇదంతా కింది స్థాయి ఉద్యోగులు చాలీచాలని జీతంతో కుటుంబాలను పోషిస్తూ, సంస్థలకు నష్టం లేకుండా నిస్వార్థంగా పని చేయడం వల్లనే అని గుర్తించడం లేదని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అడుగుతున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి, మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ఖచ్చితంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన నిలబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ ఆర్‌డి చంద్రశేఖర్, నాగన్న, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు బత్తుల పోచయ్య, సుధారాణి, కాశోజీ టీవీ చైర్మన్ దాసరి శ్రీనివాస్, తొలి వెలుగు రఘు, టిఎన్‌జీఓ నేతలు, ఎన్‌జీఒ నేతలు, ఆర్‌టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు రాజిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల, జెఏసి నాయకులు పాల్గొన్నారు.

# నిర్మాణం పూర్తయిన... నిరుపయోగంగా సులబ్ కాంప్లెక్స్

- ఏడు సంవత్సరాలుగా కొనసాగిన నిర్మాణం పనులు
- అయినప్పటికీ అందుబాటులోకి రాని వైనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు



**చందుర్తి, ప్రభాతవార్త:** మండల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018వ సంవత్సరంలో చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టగా, ఏడు సంవత్సరాల నుంచి పనులు నామమాత్రంగా చేపట్టడంతో ఎట్టకేలకు ఆరు మాసాల క్రితం నిర్మాణపు పనులు పూర్తయ్యాయి. అయినప్పటికీ సులబ్ కాంప్లెక్స్ అందుబాటులోకి తీసుకు రాకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పటి వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ఎస్‌డిఎఫ్ నిధులు 5లక్షలు, సిడిపి నిధులు 3లక్షలు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించారు. దీంతో మండల కేంద్రానికి చెందిన తిరుపతి రావు, మార్త గంగాధర్ నిర్మాణ పనులను చేపట్టారు. పనులగ పురోగతిని బట్టి బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు పనులు చేయడంలో నిర్లక్ష్యం చేశారు. అధికారుల ఒత్తిడితో గుత్తేదారులు అప్పులు చేసి పనులు చేసినప్పటికీ బిల్లులు రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంలో జాప్యం జరగడంతో జిల్లా కలెక్టర్ చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్‌ను పనులు చేయాలని ఆదేశించారు. దీంతో సర్పంచ్ ప్రేమలత సులబ్ కాంప్లెక్స్‌లో మిగిలిపోయిన ప్లంబర్, ఎలక్ట్రిషియన్, టైల్స్ తదితర పనులను పూర్తి చేశారు. అయినప్పటికీ సులబ్ కాంప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకు రావడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారు. చేసిన పనులకు పూర్తిగా బిల్లులు రాకపోవడంతో ముగ్గురు గుత్తేదారులు మారారు. సులబ్ కాంప్లెక్స్ ప్రారంభించకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, మహిళలు మల విసర్జన కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సులబ్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**నిర్మాణ పనులను రికార్డ్ చేసాం.. పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు**

చందుర్తి మండల కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు రికార్డులు చేశామని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. నిర్మాణపు పనుల్లో జాప్యం జరిగింది వాస్తవమేనని అన్నారు. ప్రస్తుతం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పూర్తయ్యాయని తెలిపారు.

## వన మహోత్సవ కార్యక్రమ శిలాఫలకం ప్రారంభించిన ఎస్పీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో 75వ వన మహోత్సవ కార్యక్రమంలో శిలాఫలకం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం రోజున ప్రారంభించారు. సిద్దిపేట జిల్లాలోని ములుగు నర్సరీ కేంద్రం నుంచి 5 వందల మామిడి, జామ, నిమ్మ తదితర మొక్కలను తెప్పించి నాటారు. ఈ మొక్కలు హైబ్రిడ్ మొక్కలు అయినందున మూడు సంవత్సరాల లోపే కాత వస్తుందని సిఐ మొగిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య, వెంకట రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కార్మికులు చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ మొగిలి, ఇల్లంతకుంట ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్ బి.పుష్పలత, వేణు తదితరులున్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి





**- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**- ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు**

**- డిఎంహెచ్‌వో డాక్టర్ సుజాత**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతలు కరీంనగర్ పట్టణంలోని బుట్టి రాజారామ్ కాలనీ, పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో డెంగ్యూ వ్యాధి కేసులను వివరాలు తెలుసుకొని డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా దోమలు అభివృద్ధి చెందకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రతి మంగళ, శుక్ర వారాలలో డ్రై డేను పాటించి ఇండ్ల చుట్టూ పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నీటి నిలువలను వెంటనే తొలగించాలన్నారు. వర్షపు నీరు ప్రధానంగా కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు, కొబ్బరి బోండాలు, పాడైపోయిన పాత్రలు, టైర్స్ మొదలగు వాటిలో నీరు నిలిచి దోమలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందుకే వారానికి రెండు రోజులు డ్రై డేను పాటించడం ద్వారా దోమలు అరికట్టి వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లేదా ఆశా కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్ష చేసుకొని వ్యాధి నిర్ధారణ అయినట్లయితే మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించి వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్త పడవచ్చని వారు తెలిపారు.. అదేవిధంగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించారు. ఆసుపత్రుల నుంచి వచ్చే వ్యర్థాలను వేరుపరిచి శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించవలెనన్నారు. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వ్యర్థాలను మున్సిపల్ చెత్తలో వేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రులు వారి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించని 3 ఆసుపత్రులు గుర్తించి వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రులు నిబంధనలను పాటించని వారిపైన డిఆర్‌ఏ యాక్ట్ ప్రకారం వారి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన పోలీస్





**- పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- పట్టణ పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన సిఐ కృష్ణ**

**సిరిసిల్ల బ్యూరో, జూలై 13, ప్రభాతవార్త :** వన మహోత్సవంలో బాగంగా పోలీసులు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వన మహోత్సవంలో బాగంగా శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ మొక్కలను నాటారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ యాదగిరి, మధుకర్, రమేష్‌లు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ కృష్ణ ఆద్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

# సబ్బండ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**- నేతన్నల ఉపాధి అవకాశాలుకు ప్రణాళిక రూపకల్పన**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్**





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షోమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రుపోదించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ప్రభుత్వ విప్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామి విధంగా మహిళలకు ఉచిత బస్సు,అరోగ్య శ్రీ పది లక్షల పెంపు, కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి కృషి చేయడం జరిగిందని అన్నారు.నేతన్న సమస్యలు పరిష్కరం ఉపాధి అవకాశాల రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. అగస్టులో రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్దం చేయడం జరుగుతుందని తెలిపారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.రైతును రాజు చేయడానికి ప్రభుత్వ పని చేస్తుందని అన్నారు. హామిలను అములు చేయడంలో సిఎం పని చేస్తున్నారని అన్నారు. రైతులకు భరోసా కల్పించే విధంగా రైతులకు మాత్రం అందేలా ప్రణాళిక సిద్దం చేయడం జరుగుతుందని అన్నారు. నేతన్నల సమస్యల శాశ్వాత పరిష్కరం కోసం టెక్‌టైల్ పార్కు సందర్శన, కలెక్టర్‌తో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మంత్రులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, అదికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

**" వార్తకు స్పందన "**

## శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి



**పాలకుర్తి, ప్రభాత వార్త:** బాధ్యతల స్వీకరణ వరకే పరిమితమై ఎలాంటి సమీక్ష సమావేశాలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్న ప్రత్యేక అధికారిపై " వార్త " శనివారం కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీనికి స్పందన వచ్చింది. మండలం ప్రత్యేక అధికారి శివయ్య శనివారం మండలంలోని కుక్కల గూడూరు, రామారావుపల్లె గ్రామాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. ఆయన దగ్గరుండి శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. విష జ్వరాలు నివారణ కొరకు అందరూ జాగ్రత్తలు పాటించాలని, దోమలు పెరగకుండా ఉండటానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అందరిని అవగాహన పరిచారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అనారోగ్యానికి గురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అలాగే ఎంపిడివో శశికళ కూడా గుంటూరుపల్లి తదితర గ్రామాలలో శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. మండల పరిషత్ పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా బసంత్ నగర్ లోని ఒరియా కాలనీలో వైద్యాధికారులతో కలిసి మెడికల్ క్యాంపు నిర్వహించి అందరికి రక్త నమూనాలను సేకరించారు. కాలనీలో ఉన్న చెట్ల పొదలను తొలగించి రోడ్డు మార్గాన్ని శుభ్రం చేయించారు.

## బీర్‌పూర్ మండలంలో తుపాకీ కలకలం

**డమ్మి తుపాకీగా గుర్తించిన పోలీసులు**

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో యువకుడు తుపాకీతో తిరగడం కలకలం రేపింది.ఇన్‌షర్ట్ వేసి బైక్‌పైన తిరుగుతున్న యువకుడు బ్యాక్ సైడ్ గన్ కనిపించేలా పెట్టుకొని తిరగడంతో పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ వారు గ్రామంలోని స్కూల్ దగ్గర ఉన్న వ్యక్తిని అనుమానంతో ప్రశ్నించడంతో డమ్మి తుపాకీ విషయం వెలుగులోకి వచ్చింది.పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని వెంటనే బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.అయితే బీర్‌పూర్ మండలం కమునూర్ గ్రామానికి చెందిన యువకుడు రాజ్‌కుమార్‌గా గుర్తించారు.షార్ట్‌ఫిల్మ్ నిమిత్తం డమ్మీ పిస్తోల్ అమెజాన్‌లో నాలుగో తేది నాడు బుక్ చేసి 7వ తేది నాడు రిసీవ్ చేసుకున్నట్లు అదే తుపాకీని ఫోటో షూటింగ్ నిమిత్తం తీసుకొని సంచరిస్తుండగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇట్టి సంఘటన పైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కుమారస్వామి తెలిపారు.అంత వరకు ఎవరుకూడా ఎటువంటి పుకార్లు నమ్మవద్దని వివరణ ఇచ్చారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

శంకరపట్నం, ప్రభాత వార్త: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపల్లి అరవింద్, సహాయ కార్యదర్శి వినయ్ సాగర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపల్లి అరవింద్, సహాయ కార్యదర్శి వినయ్ సాగర్ లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో మండల వ్యాప్తంగా అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాసిరకం భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తున్నారని, విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించాలని విద్యార్థుల సంక్షేమానికి వారి



ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కార్తీక్, తిరుమలేష్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**



గంభీరావుపేట, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో దత్తసాయి ఫంక్షన్ హాల్‌లో శనివారం పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన విధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించామని అన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ ని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. రైతును రాజును చేయడానికి ఆగస్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ లగిశెట్టి భూపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, మాజీ సర్పంచ్‌లు కటకం శ్రీధర్, అక్కపల్లి బాలయ్య, నాయకులు రాజు గౌడ్ తదితరులున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆలేరు ప్రభాతవార్త: మైనర్లు వాహనాలు నడపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వెళ్లినపట్టికి పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎలాంటి సిసి కెమెరాలు పని చేయకపోవడంతో ట్రాఫిక్ నిబ ంధనలు అమలు కావడం లేదు. ఎలాంటి పర్యవేక్షణ జా తీయ రహదారిపై లేనందున వాహా నదారులు ఇష్టారాజ్యంగా వెళ్లడం జరుగుతుంది. ఎదుట వారి ప్రాణాలతో వాహనదారులు చెలగాటం ఆడుపతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు నడిపే క్రమంలో ప్రతి ఒక్కరూ నిదానంగా వెళ్లకుండా నిర్లక్ష్యంగా దూసుకెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు, ట్రాఫిక్ వారంతా నిరంతరం రహదారులపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు, జైలు శిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు జైలు శిక్ష, జరిమానా విధించాలి.



# ఉపాధి హామీ కూలీల నిధులు వెంటనే విడుదల చేయాలి

ఆలేరు ప్రభాతవార్త: గత మూడు నెలల నుండి ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పౌల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని ప్రదేశంలో మంచినీరు టెంట్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు, గడ్డపారలకు మన పెట్టుకున్న డబ్బులు ఇవ్వలేని పరిస్థితి గుంటలతోవాలని చేస్తున్న సందర్భంలో గడ్డపార మనకు ధరలు పెరిగిన, ఎలాంటి సౌకర్యాలు ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి సౌకర్యాలు ఇచ్చే ఉపాధి డబ్బులు కూడా అకౌంట్‌లో పడటం లేదు. పడిన వారికి బర్రదే ఉన్నది. పడని వారికి అసలే పడతలు వెంటనే అధికారులు దీని డబ్బులు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం రాష్ట్ర యంత్రాంగం వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీ నారాయణ, కేతవాతు లక్ష్మి, బండ శ్రీనివాసు, మిట్ట భిక్షపతి, చిక్కల నాగులు, జూకంటి విజయలక్ష్మి, చెక్కిళ్ల గౌరమ్మ, మిట్ట లలితమ్మ, అంజమ్మ, చిక్కిళ్ల రాణి, కేతావత్తు స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు

నాగారం 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని పసునూరు గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటిరెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసునూరు గ్రామం నుండి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు వెళ్లి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటరాములు, కానిస్టేబుళ్లు ఎల్లయ్య, శేఖర్, హోంగార్డు వీరన్న తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ వార్త

# మాజీ సర్పంచ్ మహేందర్ తండ్రి మృతి



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మాజీ సర్పంచ్ తండ్రి మృతి చెందిన సంఘటన ఓదెల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి ఆకుల సాం బయ్య అనారోగ్యంతో శనివారం సాయంత్రం మరణించారని తెలిపారు. ఆయన మృతికి పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ గా బాలరాజు

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ గా బాలరాజు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ జిల్లా ఆగ్రోస్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుర్ర మల్లిఖార్జున్, ఉపాధ్యక్షులు కొమురయ్య, ఈసీ మెంబర్ ఆకునూరి సిద్ధు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జోడు ప్రణయ్, స్టేట్ సెక్రటరీ వేణు తదితరులు హైదరాబాద్ లో కలిసి సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆగ్రోస్ చైర్మన్‌గా ఎన్నికైనా సందర్భంగా ఫర్టిలైజర్ కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయించాలని కోరారు. దీంతో అన్నదాతల సమస్యలు తీరుతాయని వారు ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకల పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి,జూలై13,ప్రభాతవార్త :



నేడు మార్కెట్ యార్డులో జరిగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు జన్మదిన వేడుక కార్యక్రమం పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు వై.నరేష్ శనివారం పరిశీలించారు. జన్మదిన వేడుకకు హాజరయ్యే కాంగ్రెస్ నాయకులకు కూర్చోవడానికి స్టేజీ, కార్యకర్తలు కూర్చోవడానికి ముందు భాగం కుర్చీలు కార్యక్రమాలను దగ్గరుండి చేపించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ .. ఎమ్మెల్యేమందుల సామేలు జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరు లక్ష్మయ్య, రాములు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్‌లో జీవ మనుగడ సాధ్యం

**- సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్వి.సూర్యనారాయణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్‌లో జీవ మనుగడ సాధ్యమని సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 3333 మొక్కలు నాటే కార్యక్రమాన్ని మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో మానవ అవసరాల దృష్ట్యా పర్యావరణ విపరీతంగా కలుషితం అవుతుందని, దీని వల్ల భవిష్యత్‌లో జీవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని, కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అది కేవలం చెట్లతోనే సాధ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ స్వీకరించి విరివిగా మొక్కలు నాటి అవి చెట్లుగా ఎదిగేంత వరకు వరకు సంరక్షిస్తే ఆ తరువాత అవి మనల్ని సంరక్షిస్తాయని అన్నారు. ఈ సంవత్సరం 43 హెక్టార్లలో 1,03,033 మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు, అలాగే 15వేల మొక్కలను ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డీజీఎం, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ డీజీఎం ఐఈ మురళీకృష్ణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఏరియా సర్వే అధికారి బూక్య దేశాయి, బేస్ వర్క్‌షాప్ ఇన్‌చార్జి ఇంజనీర్ రామకృష్ణ, జనార్దన్, ఏరియా సెక్యూరిటీ అధికారి మహమ్మద్ షరీఫ్‌లతోపాటు ఓసిపి 3 ఫిట్ సెక్రటరీ ఇజ్జ రాజయ్య, ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్, ఇతర అధికారులు, ఉద్యోగులున్నారు.




## వ్యవసాయ భూములకు వెళ్లేదారిని పరిరక్షించాలి

**- బ్రహ్మణపల్లి గ్రామస్తుల వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

వ్యవసాయ భూములకు వెళ్లేందుకు పురాతన కాలం నుంచి ఉన్న దారిని పరిరక్షించాలని పెద్దపల్లి మండలం బ్రహ్మణపల్లి గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్‌కు సమస్యను వివరించి, ఫిర్యాదు చేశారు. సర్వే ప్రకారం దారి తనకే చెందుతుందని గ్రామానికి చెందిన పిడుగు లింగయ్య దున్ని నాటు వేశాడని అధికారులకు మొర పెట్టుకున్నారు. దారి దున్నడంతో ప్రస్తుతం వ్యవసాయ పనులకు పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. వినతి అందించిన వారిలో గ్రామస్తులు గాండ్ల మల్లేశం, బొల్లం తిరుపతి, దామెరకొండ మల్లయ్య, తోట కాంతయ్య, ఓదెల రాజు, మ్యాకల రాజయ్య, గురిజాల లక్ష్మయ్య, తిరుమలేష్, గాండ్ల సదయ్య, నరేందర్, గురిజాల రాజు, వెంకటేశం, వెంకన్న, జంగిలి రాజేశం, మహేందర్, నర్సింగం, రవి పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని, డ్రైనేజీలో చెత్త నిల్వకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని, మురికి కాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. కూరగాయల మార్కెట్‌ని సందర్శించిన అనంతరం మటన్ మార్కెట్ పక్కన హోల్ సేల్ దుకాణాల ముందు సిమెంట్ గాజులు ఏర్పాటు చేయాలని, మార్కెట్ యాజమానులుమిగిలిన కూరగాయలను బయట పడవేయకుండా అందులో వేసినట్లయితే మున్సిపల్ సిబ్బంది తీసుకెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ అనిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాంమోహన్ రెడ్డి, పులిపాక రాజు, వార్డు ఆఫీస్ భూమేష్, ఆల్క జవాన్లు జయరాజ్, మోహన్, వేణు, మెప్మా ఆర్‌పి స్రవంతి, మెడికల్ ఆఫీసర్ మమత, ఎఎన్ఎం సరోజ, ఆశా వర్కర్ మరియమ్మ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మెహేంది కార్నిమల్

**- పాల్గొన్న సామారపు లావణ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని జవహర్ నగర్ సరస్వతి విద్యా మందిర్‌లో మెహేంది కార్నిమల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సరస్వతి స్కూల్ ప్రబంధకారిణి సామారపు లావణ్య పాల్గొని పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఆషాడ మాసంలో గోరింటాకు విశేషాన్ని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిర్ కార్యదర్శి రవిందర్, శ్రీనివాస్, పద్మ, సుమాంజలి, జ్యోతి తదితరులున్నారు.



## పెద్దపల్లి ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

డెంగ్యూ జ్వరంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతుల కుమారుడు ప్రతీక్ ఠాకూర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## జ్వర పీడితులను పరామర్శించిన నల్లా మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జ్వరాల బారిన పడి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని బిఆర్ఎస్ నాయకుడు నల్లా మనోహర్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నల్లా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అల్లిపూర్‌లో శానిటేషన్



నిర్వహించి, వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్ఓను కోరారు. లేదంటే తాను ప్రైవేట్ ఆసుపత్రి వారిచే క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య ప్రజలకు సూచించారు. పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల, నిట్టూరు, నిమ్మలపల్లి గ్రామాల్లో శానిటేషన్‌పై పెద్దపల్లి ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని, డ్రైనేజీల్లో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్




వేయాలని, మురికి కాలు వలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ గౌడ్, ఎంపిఓ సుదర్శన్ తదితరులున్నారు.

## అయ్యప్ప దేవాలయానికి గేటు వితరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు 70వేల రూపాయల విలువజేసే గేట్‌ను అందజేశారు. తన సొంత ఖర్చులతో ఎంతో మందికి ఆపదలో నేనున్నానంటూ ఆదిగిన ప్రతీ ఒక్కరికి సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆ దంపతులది. ఈ సందర్భంగా ఆ దంపతులకు అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# దసరా వరకు జిల్లాకు 30 డీలక్స్, 30 ఎక్స్ ప్రెస్ బస్సులు మంజూరు చేస్తా





బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*నల్లగొండ అర్బన్, జులై 13, ప్రభాతవార్త :*

దసరాలోపు ఉమ్మడి నల్గొండ జిల్లాకు 30 డీలక్స్ బస్సులు, 30 ఎక్స్ప్రెస్ బస్సులను మంజూరు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని నల్గొండ బస్టాండ్‌లో శనివారం ఆయన బస్సు డిపోలో నల్గొండ - హైదరబాద్‌కు ఒక ఏసీ బస్సును, 4 డీలక్స్ బస్సులను, పల్లెవెలుగు బస్సును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి డిపోకు పునర్ వైభవం తీసుకొచ్చి అక్కడినుండి అన్ని ప్రాంతాలకు బస్సులు నడుపుతామని ఆయన అన్నారు. నల్గొండ నుండి తిరుపతి, హైదరాబాద్‌లకు ఏసీ బస్సులను మంజూరు చేస్తామని రాష్ట్ర ట్రాన్స్పర్ట్ బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నష్టాలలో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు.

ఆర్టీసీ సంస్థను, కార్మికు లను సంరక్షించేందుకు నూతన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నదని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల లోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేశామని తెలిపారు. మరో 1500 బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయని, 645 బస్సులు రెండు లక్షల 55000 కిలోమీటర్లు ప్రమాణించి, 3 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోకి వచ్చే నార్కట్‌పల్లి బస్సు డిపోకు పునర్ వైభవాన్ని తీసుకువచ్చి అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంలో భాగంగా 21% డిఎని ఇచ్చామని, 280 కోట్ల బకాయిలలో 80 కోట్లు ఇదివరికే ఇవ్వడం జరిగిదని తెలిపారు. రూ. 200 కోట్లలను ఈ నెలాఖరు నాటికి వారి వారి ఖాతాలలో జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆర్టీసీ బలోపేతంలో భాగంగా నూతనంగా 3035 ఉద్యోగాలను భర్తి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసిని ఆపరేషన్ నష్టాల నుండి బయటకు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వ సహకారంతో ముందకు నడిపిపిస్తున్నామని చెప్పారు. అన్ని జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసు కున్నామని అవసరమైతే అసెంబ్లీ నియోజక వర్గాల నుండి రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సులను నడుపుతామని, ముందుగా జిల్లా కేంద్రాల నుండి ఏసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్ల డించారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్‌కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా బస్సులు నడిపి ప్రయాణికులను సురక్షితంగా చేరవేస్తామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని, 60 నుండి 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. టీజీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అప్పుల్లో ఉన్న ఆర్టీసీని పైకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. హైదరాబాద్ తర్వాత ఆరు అసెంబనఈల నియోజకవర్గాలు, 35 లక్షల జనాభాను కలిగి అతి పెద్ద జిల్లాగా నల్గొండ ఉందని, అందువల్ల నల్గొండ జిల్లాకు ప్రత్యేకంగా 25 బస్సులతో పాటు నార్కెట్‌పల్లి ఆర్టీసి డిపోకి పునర్ వైభవం తీసుకురావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తానికి 100 బస్సులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్‌టిసి ఆర్‌ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్‌ఎం శివ శంకర్, ఆర్టీసి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వంతో అటకెక్కిన గుట్కాల నిషేధం

-విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు

-ఆర్థికంగా.. ఆరోగ్యంగా చితికి పోతున్న యువత

-తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*





విద్యార్థులు, యువకులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించక వ్యసనపరులతో స్నేహం చేసి దురాలవాట్లకు దగ్గరై తమ బంగారు భవిష్యత్తును చేజేతలు నాశనం చేసుకుంటున్నారు. తాగుడుకు బానిసై కొందరు, గుట్కాలకు, గంజాయికి బానిసై మరికొందరు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుని అప్పుల పాల అవడమే గాక ఆసుపత్రుల పాలవుతున్నారు. తమ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తులు అమ్మి అప్పులు తీర్చుకునే పరిస్థితి ఏర్పడుతుంది. వీటన్నింటికి కారణం చెడు స్నేహాలు, దుర అలవాట్లు, ఈ దురాలవాట్లను దూరం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన నిషేధ చట్టం అధికారుల నిర్లక్ష్యంతో అటకెక్కుతోంది.

రోజురోజుకు సమాజపరంగా పరిజ్ఞానం పెరుగుతుంటే తామేం తక్కువ అన్నట్లు యువత అపరిపక్వ పరిజ్ఞానంతో సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రభుత్వం గుట్కా, గంజాయి, మాదకద్రవ్యాలను నిషేధిస్తూ మే 30న ప్రకటన చేసినప్పటికీ అధికారులు మాత్రం మాకెందుకులే అన్నట్లు వ్యవ హరిస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని, తమలా వ్యవసాయం, అడ్డ కూలీలుగా కష్టపడకూడదని రాత్రనకా, పగలనకా, తిండి తిన్న తినకపోయినా కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్నారు. ఇవేమీ పట్టనట్లు కొంతమంది వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అక్రమ వ్యాపారులు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వ్యాపారుస్తులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. హైదరాబాద్‌కు దగ్గరలో ఉండడం వల్ల భువనగిరి ప్రాంతంలో పలు వార్డుల్లో విచ్చలవిడిగా గుట్కాలు, గంజాయి సిగరెట్లు సైతం కిరాణా షాపులలో, రెస్టారెంట్‌లో నిత్యావసర సరుకులు మారాయని బహాటంగానే చెప్పుకుంటున్నారు. గతంలో పలుమార్లు గంజాయి పట్టుబడినప్పటికీ కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం కాకుండా పోలీసులు గట్టి నిగా ఏర్పాటు చేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎపిటోమ్ వెంచర్‌లో అక్రమంగా గుట్టల బ్లాస్టింగ్

రైతుల పొలాల్లోకి ఎగిరిపడ్డ బండరాళ్లు

పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతులు



**చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగపడల్లి గ్రామ పరధిలోని ఎపిటోమ్ వెంచర్‌లో ఉన్న గుట్టలను అక్రమంగా బ్లాస్టింగ్ చేసి తొలగించే పనులు చేపట్టారు. ఈ క్రమంలో సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో పెద్ద ఎత్తున రాళ్లు పడి వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయంపై చెరుకు పద్మ పంట దెబ్బతిన్నదని ఆరోపిస్తూ శనివారం పోలీసులకు పిర్యాదు చేశారు. వ్యవసాయ భూముల్లో ప్రమాదకరంగా రాళ్లు పడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆరోపించారు. ఈ మేరకు పోలీసులు ధర్యాప్తు జరుపుతున్నారు.



# నార్కట్‌పల్లి డిపోకు పూర్వ వైభవం కల్పించాలి

*నార్కట్‌పల్లి, జులై 13 ప్రభాతవార్త*



రాష్ట్రంలోనే తొలి బస్‌డిపోగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మింపబడిన నార్కట్‌పల్లి బస్‌డిపోకు పూర్వ వైభవం కల్పించాలని, తద్వారా మండల అభివృద్ధికి, ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి దారి చూపాలని రాష్ట్ర రావాణ మరియు బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందించారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్యల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శనివారం ఆయనకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు.బైపాస్ నిర్మాణం పూర్తయిన తరువాత అసలు గ్రామంలోని బస్టాండ్‌కు బస్సులు రాకపోవడతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు.అదే విధంగా గత ప్రభుత్వం అనాలోచిత చర్యల కారణంగా బస్‌డిపోను తరలించి కేవలం బస్టాండ్‌కే పరిమితం చేయడంతో బస్సుల రాకపోకలు పూర్తిగా తగ్గిపోయి వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణకుల వెతలకు పరిస్కారం చూపాలని కోరారు.బస్‌డిపోను పునరుద్ధరించడంతోపాటు బస్సుల సంఖ్యను పెంచాని కోరారు.కర్యాక్రమంలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, నరేందర్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, వారి చికిత్సకు ప్రాధాన్యత ఇవ్వాలని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వైద్యులను కోరారు. కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర తొలి సిఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడపడుచుకి మగ బిడ్డ పుడితే 12వేలు, ఆడబిడ్డ పుడితే 13వేలతో పాటు కేసీఆర్ కిట్ ను ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లోని ప్రజలకు తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది కృషిని ప్రశంసించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచడంతో పాటు రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రయత్నాలు రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం, పేదలకు సరైనా వైద్య సహాయం అందేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## యాదవ మండల యువజన అధ్యక్షునిగా బండారి హర్షిత్

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలోని అఖిల భారత యాదవ మహాసభ మండల



కేంద్రంలో నిర్వహించారు. ఈ యువజన విభాగంలో మండల నూతన కమిటీని ఎన్నుకోగా ఓదెల మండలం యాదవ యువజన నూతన అధ్యక్షునిగా బండారి వర్షిత్ యాదవ్, ఉప అధ్యక్షుడిగా జంగా అజయ్ కుమార్ యాదవ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్, కొమ్మ సతీష్ యాదవ్, వినిత్ యాదవ్, సాయి మాధవ్, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోదర - సోదరీ ద్వయం విద్యలో ఎక్సెల్ గోల్డ్ మెడల్, ప్రభుత్వ ఉద్యోగం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలానికి చెందిన పుల్ల శ్రీనివాస్ మంజుల కుమారుడు పుల్ల నాగేంద్ర వరప్రసాద్ హైదరాబాద్ లోని సిబిఐటి కళాశాల 4వ గ్రాడ్యుయేషన్ డే 2024లో ఎమ్ఈ(ఈసిఈ - ఈఎస్, విఎల్ఎస్ఐడి) బ్రాంచ్ లో టాపర్ గా నిలిచి బంగారు పతాకాన్ని అందుకున్నారు. అదే విధంగా అతని సోదరి ఇటీవల ప్రభుత్వ లెక్చరర్ పదవిని పొందింది. తల్లిదండ్రులు, గ్రామస్థులు, తోబుట్టువుల విజయాల గురించి పులకించిపోయారు. వారి కృషి, అంకితభావానికి కృతజ్ఞతలు. కుటుంబం విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. వారి తల్లిదండ్రులు గర్వపడేలా వారి చదువులు, కెరీర్ లక్ష్యాలను కొనసాగించమని ఇతరులను ప్రోత్సహించింది.



## వన మహోత్సవంలో జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ, రూరల్



పోలీస్ స్టేషన్ లలో అధికారులు, సిబ్బందితో కలిసి శనివారం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... మొక్కలను నాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని, మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి, సిఐ లు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐ లు మారుతి, అంజయ్య, సిబ్బంది లు ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపి రఘునందన్ రావు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ని శనివారం మెదక్ ఎంపి రఘునందన్ రావు దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ఇష్టమైన కోడే మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకోని సేవలో తరించారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎంపి వెంట ఆలయ అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తదితరులు ఉన్నారు.



# వేములవాడ వార్త

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

### - సిఐ వెంకటేశ్వర్లు

**చందుర్తి, ప్రభాతవార్త.**

మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ



కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ మండలంలోని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారమని అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలు.. దొరకని దొంగలు

### వారం రోజుల్లో ఆరు ట్రాన్స్ఫార్మర్ల దొంగతనం

### ఒక్కో ట్రాన్స్ఫార్మర్ కాపర్ విలువ రూ.85వేలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

వరుసగా ట్రాన్స్ఫార్మర్‌లను ఎత్తుకెళ్తున్న దుండగులను పట్టుకోవడంలో పోలీసులు విఫలం అయ్యారని, వారం రోజుల్లో ఆరు ట్రాన్స్ఫార్మర్‌లను గుర్తు తెలియని దుండగులు ఎత్తకెళ్లడం జరిగిందని, సంబంధిత ట్రాన్స్కొ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు దుండగులను పట్టుకోవడం లేదని విద్యుత్ అధికారులు, రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు కరెంటు అందించే రన్నింగ్‌లో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌లను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి అందులోని విలువగల కాపర్ వైరును వారం రోజులలో 6 ట్రాన్స్ఫార్మర్‌లను ధ్వంసం చేసి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఘటన మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి సరిహద్దుగల పెంచాలపల్లి-గంగిపల్లి గ్రామ సరిహద్దులో గల బండ సంపత్‌రెడ్డి పొలం వద్ద రెండు ట్రాన్స్ఫార్మర్‌లు, అలాగే గ్రామ సబ్‌స్టేషన్ వెనకాల ఒక ట్రాన్స్ఫార్మర్, మూడుచోట్ల 6 ట్రాన్స్ఫార్మర్‌లను ఈనెల 6నుండి 12వ తేదీ వరకు గుర్తుతెలియని దుండగులు రైతులకు విద్యుత్ సరఫరా చేస్తున్న ఆరు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల(25కెవిఎ)విద్యుత్ వైర్లను చాకచక్యంగా దుండగులు కట్ చేసి ట్రాన్స్ఫార్మర్‌లను ధ్వంసం చేసి అందులోని విలువ కలిగిన కాపర్ వైరు ఎత్తుకెళ్లారని, ఒక్కో ట్రాన్స్ఫార్మర్‌లోని కాపర్ విలువ సుమారు రూ. 85వేలు ఉంటుందని చెంజర్ల ఏఈ మెరుగు రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అసలే వర్షాలు లేక పంట సాగుకు నీరులేక రైతులు నాన కష్టాలు పడుతున్న తరుణంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు గుర్తు తెలియని దుండగులు దొంగతనాలకు పాల్పడడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని పలు గ్రామాల రైతులు గ్రామస్థులు కోరుతున్నారు.





# వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలి

**- ముత్తారం మండల ప్రత్యేకాధికారి ఆర్.రవీందర్**

**- ఐదు గ్రామాల్లో సందర్శించిన మండల ప్రత్యేకాధికారి**

ముత్తారం, ప్రభాతవార్త.

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్న కారణంగా ప్రతీ ఒక్కరూ వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని ముత్తారం మండల ప్రత్యేకాధికారి ఆర్.రవీందర్ సూచించారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపేట, ఇప్పల్లపల్లి, ఓడేడు, మైదబండ గ్రామాలను శనివారం ఆయన సందర్శించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పారిశుద్ధ్య నిర్వహణపై సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుందని, కాబట్టి ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో చెత్తా చెదారం ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, నిలిచి ఉన్న నీటిని తొలగించాలని అన్నారు. హెల్త్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్లోరినేషన్ చేయించాలని, దోమల మందు పిచికారి చేయాలని, జ్వర పీడితులను గుర్తించి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి తగు సూచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, ఎంపిఓ వేణు మాధవ్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది



## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికు వినతిపత్రం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్రంలో 61 ఏళ్లు పైబడిన 3797 మంది విఆర్ఎల స్థానంలో దశాబ్దకాలంగా విదులు నిర్వహిస్తున్న వారి అర్హతకు అనుగుణంగా జూనియర్ అసిస్టెంట్ రికార్డు అసిస్టెంట్ ఆఫీస్ సబార్డినేట్‌లుగా నియమించి రెగ్యులర్ స్కేల్ అందించేందుకు తగు చర్యలు తీసుకునేలా చూడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని రెవెన్యూ డిపార్ట్మెంట్‌లోపై స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారి వరకు అందరికీ అందుబాటులోఉండి సేవలందించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం అంచనా వేసేందుకు అధికారులకు తోడుగా నిలబడడమే కాకుండా గ్రామాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ కార్యక్రమాలు అమలు చేయడంలో క్షేత్రస్థాయి సమస్యలను సర్వే అధికారులకు సహకారం అందించే వంటి కార్యక్రమాలతో పాటు పనిచేశారని చెప్పగా తప్పదని ప్రతాప్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన పేరిట దరణి ఏర్పాటు చేయడంతో విఆర్వో విఆర్ఏల వ్యవస్థ రద్దుతో ఏర్పడే సమస్యలపై ప్రత్యేకంగా ఇటువంటి అధ్యయనం చేపట్టకుండా దశాబ్దాలు తరబడి విఆర్ఎలుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా విఆర్వో విఆర్ఎల వ్యవస్థను గత ప్రభుత్వం రద్దు చేసిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.



## ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్‌లో చివరి రోజు ముగిసిన సౌందర్యలహరి ప్రవచనం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

వారాహి నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ ఆద్యాత్మిక కేంద్రం గీతాభవన్‌లో జరుగుతున్న సౌందర్య లహరి ప్రవచనం ముగిసింది. ప్రముఖ పౌరాణిక వేద పండితులు, పౌరాణిక బ్రహ్మ బిరుదాంకితులు, సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ల విశుషర్మ చే గత వారం రోజులుగా జరుగుతున్న సౌందర్య లహరి ప్రవచనం, శనివారంతో ముగిసింది. విఘుశర్మ దేవి సౌందర్యం గురించిన వర్ణనలు ఆమోఘం, అద్భుతమని చెప్పాలి. ఉదయం సౌందర్య లహరి హోమం, పూర్ణాహుతి దేవతో ద్వాసన, అవబృత స్నానం మహదాశీర్వచనం ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధలను భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీతాభవన్ కార్యదర్శి పొంపట్టి రవీంధర్, మాతలు ,సామాజిక కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రావిటీ పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో గల గ్రావిటీ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల సందర్భంగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్లు పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పోచమ్మ తల్లికి శనివారం బోనాలు సమర్పించారు. సరైన సమయంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పిల్లలకు మంచి విద్యాబుద్దులు రావాలని పిల్లలు అనుకున్న గోల్స్ రీచ్ కావాలని పోచమ్మ తల్లి కృప కటాక్షం అందరిపై ఎల్లప్పుడు ఉండాలని జగిత్యాల జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రావిటీ స్కూల్ కరస్పాండెంట్ సంధ్యారాణి, డైరెక్టర్ డా. లక్ష్మినారాయణ, పవన కుమార్, ఆసిఫ్ శిల్ప, శ్వేత, స్టాఫ్ పాల్గొని బోనాలు విజయవంతం చేశారు.



## కుడా చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

కూడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంక్రటామ్‌రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావు అమరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# మంథని వార్త

## గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే లక్ష్యం

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే విజయరమణారావు లక్ష్యం అని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్, పోత్కపల్లి రహదారికి నిధులు మంజూరైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీట్లు పంచుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో హుస్సేన్యా వాగు పోయే



దారిలో రహదారి మారమ్మతులను మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సారయ్యగౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాల్వశ్రీరాంపూర్ నుంచి ఓదెల మండలం పొత్కపల్లి రహదారి అధ్వానంగా తయారైన విషయంపై ఎమ్మెల్యే స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణమునకు సిఆర్ఎష్ నిధుల నుంచి 25 కోట్లు మంజూరు చేశారని అదేవిధంగా కాల్వశ్రీరాంపూర్‌లో నల్లల బాయి నుంచి హుస్సేన్ మియావాగు పోయే రైతుల రహదారికి మరమ్మతులకు ఎమ్మెల్యే



నిధులు మంజూరు చేశారు అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతి కాలంలోనే గ్రామ గ్రామాన సీసీ రోడ్లు వేయడం జరిగింది అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలభివృద్ధికి ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడుగా జనవేణ సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి ,నాయకులు బంగారు రమేష్, అల్లం దేవేందర్, సబ్బని రాజమల్లు, గోలి సుధాకర్, శివరామకృష్ణ, మాదాసు సతీష్, పోశాళ సదానందం, అటికం శంకర్‌గౌడ్, ఎంపీటీసీ రావి సదానందం, గాజుల మోహన్, పాల్గొన్నారు.

## రామాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్

గంభీరావుపేట, ప్రభాతవార్త.

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, పలువురు నాయకులున్నారు.



## గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం ఈసారి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించేలా కృషి చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ



ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డికి టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ గల్ఫ్ డివిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సమగ్ర ప్రవాస భారతీయుల విధానం ఎన్ఆర్ఐ పాలసీని ప్రవేశ పెట్టాలని, గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకు స్పష్టమైన జీవోను విడుదల చేయించాలని, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లి వారి గురించి సమగ్ర సర్వే చేయించాలని, రేషన్ కార్డుల నుంచి, ఓటర్ లిస్ట్ నుంచి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని, అన్ని సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వర్తింపజేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ గల్ఫ్ డివిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ తెలిపారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానంకు రోడ్డు నిర్మించాలని వినతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలోని చీకోడు గ్రామం నుంచి రేకులకుంట మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ పర్యటన సందర్భంగా ఆయనకు గ్రామానికి చెందిన బాధ నరేష్, గున్నాల రమేష్ గౌడ్‌లు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. దాదాపు 400 సంవత్సరాల క్రితం స్వయంబు కొలువై ఉండి, ఉమ్మడి కరీంనగర్, నిజాబాద్, మెదక్, హైదరాబాద్ జిల్లాల ప్రజలచే పూజలు అందుకుంటూ భక్తుల కొంగుబంగారమైన మల్లికార్జున స్వామి దేవస్థానంకు కొద్ది సంవత్సరాల క్రితం మార్గం ఉండేదని, ఆ మార్గంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడంతో మరో మార్గం ఏర్పాటు చేశారని, భక్తులు దీంతో ఇబ్బందులకు గురవుతున్నారని, దేవస్థానం వరకు రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని ఈ వినతి ద్వారా వారు కోరారు. దీనికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలంలోని లొత్తునూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.లొత్తునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త గుంటుకుల లచ్చయ్య,లక్కం సత్తవ్వ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**- వేములవాడ ఎమ్మెల్యేకు బిజెపి నాయకుల వినతి**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముస్తాబాద్ పర్యటన



సందర్భంగా ఆయనకు బిజెపి మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని విద్యార్థులకు ప్రధానంగా నెలకొన్న సమస్య డిగ్రీ కళాశాలని, మండలంలోని డిగ్రీ విద్యను అభ్యసించే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరతిగతిన డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం గతంలో బిజెపి, బిజెవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడితే గత ప్రభుత్వం కక్ష సాధింపుగా బిజెపి నాయకులపైన అక్రమ కేసులు పెట్టిందని, ఈ ప్రభుత్వంలోనైనా మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వినతి అందించిన వారిలో బిజెపి నాయకులు చిట్నేని శ్రీనివాస్ రావు, కోల కృష్ణ గౌడ్, బాధ నరేష్, చీకోటి మహేష్, రమేష్ గౌడ్, దీటి సత్తయ్య, ఆకాష్ తదితరులున్నారు.

## కాల్వలో చెత్తా చెదారం తొలగింపు

వెల్గటూర్,ప్రభాతవార్త :

వెల్గటూర్ మండలం కేంద్రంలో కోటిలింగాల కమాన్ వద్ద ఎస్ఆర్ఎస్పీ



కెనాల్‌లోని చెత్తను ప్రత్యేక అధికారి ఆర్.శేఖర్ ఆదేశాల మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి హాఫీజ్ ఆధ్వర్యంలో కాల్వలోని చెత్తాచెదారం,ప్లాస్టిక్ వ్యర్థాలను జెసిబి సహాయంతో తొలగించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జెసిబి సహాయంతో చెత్త చెదారమును తొలగించినందుకు గాను స్థానిక ప్రజలతో పాటు రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హాఫీజ్,కారోబార్ పంబాల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌కు 80 వేల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి మోకాలు కీలు సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా శస్త్ర చికిత్స చేసుకునే స్తోమత లేకపోవడంతో సమస్యను స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా,స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం ద్వారా 80 వేల రూపాయల విలువ గల ఎల్‌వోసిని ఎమ్మెల్యే క్వార్టర్‌లో వారి కుమారుడు నరేష్‌కు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రావు,చెరుకు జాన్,సత్తిరెడ్డి,ఏలేటి రాజిరెడ్డి,చంద్రారెడ్డి,గర్వందుల గంగన్న,రాజేష్, పాల్గొన్నారు.



## కందేపి రాణిప్రసాద్ 'క్లాస్ రూం కథలు' పుస్తక ఆవిష్కరణ...

సిరిసిల్ల బ్యూరో, జూలై 13, ప్రభాతవార్త :

ప్రముఖ బాల సాహితీ వేత్త డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ రూపొందించిన క్లాస్ రూం కథలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని






ఇంకొల్లు గ్రామంలో క్లాస్ రూం కథలు పుస్తకాన్ని ఆవిష్క రించారు. డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ బాల సాహిత్యంలో సైన్స్, రచనల గురించి పరిశోధన చేసిన బాల సాహితివేత్త, బాలసాహిత్యంలో 50 పుస్తకాలు రచించారు. కళల గురించి నాలుగు పుస్తకాలు, సైన్స్‌లో పది పుస్తకాలతో పాటు ఆరు బాలల గేయాల పుస్తకాలు వెలువరించారు. కథల విభాగంలో నాలుగు పుస్తకాలు తేగా ఇది ఐదవ పుస్తకం. అనువాదకులుగా తొమ్మిది పుస్తకాలను ఇంగ్లీషు నుంచి అనువదించారు. ఆడియో కథలుగా రూపొందించి యూట్యూబ్ చానల్‌లో పెట్టారు. టీచింగ్స్ ఎయిడ్స్‌ను, సైన్స్ ఎగ్జిబిట్స్‌ను తయారు చేశారు. పదిహేను వందలకు పైగా పోస్టర్లను తయారు చేశారు. ఆరు బిరుదులు, ఆరు వరల్డ్ రికార్డులను సొంతం చేసుకున్నారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కు సంబంధించిన 300 కళాకృతులను రాణి ప్రసాద్ తయారు చేశారు. ప్రిస్క్రిప్షన్ ద్వారా మందులే కాకుండ సాహిత్యాన్ని బొమ్మల్ని గత 25 ఏండ్లుగా అందిస్తున్నారు. క్యాన్సర్, ఎయిడ్స్, ట్యూమర్స్, అల్సర్ లాంటి రోగాల గురించి పోస్టర్స్‌ను తయారు చేశారు. కవితలు రాస్తూ జంతువుల, పక్షులకు సంబంధించిన పుస్తకాలు రచించారు. రక్తదానం, అవయవ దానం, ర్యాగింగ్ లాంటి వాటిపై అవగాహన కల్పించే విదంగా వ్యాసాలు రాశారు. రాణి ప్రసాద్ చదువుకున్న ఇంకొల్లు గ్రామంలో క్లాస్ రూం కథలు పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని రాణి ప్రసాద్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కందేపి ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను కలిసిన జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులు డబుల్ బెడ్‌రూం ఇండ్లకు డ్రైనేజీ వాటర్ కరెంటు సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మౌలిక సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు,చెరుకు జాన్,సత్తిరెడ్డి,రాజిరెడ్డి,చంద్రరెడ్డి,గర్వందుల గంగన్న,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



# చెక్కుల పేరుతో పైసల 'దందా'

**- కాంగ్రెస్ నాయకుడి చేతివాటం - లబ్ధిదారుల నుంచి డబ్బుల వసూళ్లు**
**- చెక్కుల పంపిణీలో మొర పెట్టుకున్న బాధితురాలు**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** కల్యాణ లక్ష్మి పథకం వర్తింపజేస్తానని ఓ కాంగ్రెస్ నాయకుడు చేతివాటం ప్రదర్శించాడు. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంచన చంద్రకళ అనే మహిళ తన కూతురుకు 18 నెలల క్రితం వివాహం చేసింది. ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి పథకం వర్తింపు కోసం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకున్ని ఆశ్రయించింది. కల్యాణ లక్ష్మి పథకం వర్తింపజేస్తానని... ఆ పథకానికి దరఖాస్తు చేయడం కోసం ఖర్చులు ఉంటాయని ఆమె వద్ద నుంచి 7వేల రూపాయలు వసూలు చేశాడు. శనివారం కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. దీంతో ఆశగా తనకు కల్యాణ లక్ష్మి పథకం కింద చెక్కు అందుతుందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సదరు మహిళ హాజరయ్యింది. తీరా లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో సదరు నాయకునిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. విషయాన్ని మీడియా దృష్టికి సైతం తీసుకు వచ్చింది. బాధిత మహిళ కాంచన చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియాలో ప్రముఖ నాయకుడిగా వ్యవహరిస్తున్న గడ్డం మధూకర్ (చోటు) కల్యాణ లక్ష్మి చెక్కు త్వరగా ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికి రూ.7వేలు వసూలు చేశాడని ఆమె తెలిపింది. కానీ లబ్ధిదారుల జాబితాలో తన పేరు మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం కాస్త ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, చోటును పిలిపించి మందలించి వెంటనే ఈ విషయంపై వివరణ ఇవ్వాలని చోటును ఆదేశిస్తూ... ఈ విషయంపై ఎంక్వైరీ చేసి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓ రమేష్‌ను ఆదేశించారు.

**బాధితురాలి వివరణ... ఆవేశంతో మాట్లాడిన కాంచన చంద్రకళ**



కల్యాణ లక్ష్మి లబ్ధిదారుల లిస్టులో నా పేరు లేదనే ఆవేశంలో మాట్లాడానే తప్ప మరొకటి లేదు అని కాంచన చంద్రకళ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధూకర్ (చోటు)కు ఈ విషయంతో ఎలాంటి సంబంధం లేదు అని ఆమె పేర్కొన్నారు.

# అధికారి కూర్చుండే కుర్చి తప్ప ఆఫీస్ అంతా చెత్తకుప్ప

**అపరిశుభ్రతకు నిలయంగా వ్యవసాయ అధికారి కార్యాలయం**
**చిందరవందరగా పడి ఉన్న మండల రిపోర్టు ఫైల్స్**
**పగిలిపోయి దర్శనమిస్తున్న మందుల సంచులు**

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం అపరిశుభ్రతకు నిలయంగా మారి ఒక అధికారి కూర్చుండే కుర్చి తప్ప ఆఫీస్ రూములన్నీ చెత్తకుప్పలాగా మారి దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండలానికి సంబంధించిన ఫైల్స్ ఇతర పేపర్లన్నీ చిందరవందరగా పడి ఉన్న దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. ఆఫీస్‌లోని రూమ్‌లలో పగిలిపోయిన మందుల సంచులు ఇతర కాగితాలతో ఒక చెత్త కుప్ప మాదిరిగా దర్శనమిస్తున్నాయి. ఆఫీస్ ముందర వ్యవసాయ అధికారి కార్యాలయం బోర్డు ఎదురుగా పిచ్చి మొక్కలు పెరిగిపోయి చిత్తడిగా తయారయినాయి. ఈ విషయంపైనమండల వ్యవసాయ అధికారి అనూషను వివరణ కోరగా స్పందిస్తూ తను గత ఆరు నెలల నుండి లీవ్‌లో ఉన్నానని వచ్చినప్పటి నుండి గ్రామాల సందర్శన నిమిత్తం వెళ్తున్నానని కార్యాలయానికి సంబంధించి అన్ని గదులలో పరిశుభ్రత కోరకై మార్పు చేర్పులు చేస్తున్నట్లు కార్యాలయం ముందు పిచ్చి మొక్కలు తొలగించడానికి ఆదేశాలు ఇచ్చానని ఒకటి రెండు రోజులలో కార్యాలయం పరిశుభ్రత ఉండేలాగా చూసుకుంటామని తెలిపారు.



# శివాజీ నగర్‌లో కరెంట్ కట్...
# చీకటిలో కార్మిక కుటుంబాలు

**- పోలీసుల ప్రవేశంతో బలవంతంగా కరెంట్ కట్... రేపో... మాపో నీరు కూడా**
**- రోడ్డు వెడల్పుకు ఎన్ని ఫీట్ల స్థలం కావాలంటున్న కార్మికులు**
**- కార్మికులకు సమయం కావాలంటున్న బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి**
**- వివాదంగా తయారైన రోడ్డు వెడల్పు కార్యక్రమం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఏరియా రోడ్డు వెడల్పు కార్యక్రమం వివాదంగా తయారైంది. ప్రధాన చౌరస్తా నుంచి పట్టణ ప్రధాన వ్యాపార కేంద్రాలు అయిన లక్ష్మినగర్, ఓల్డ్ అశోక్ ఏరియా, మేదరి బస్తీ రోడ్డు ఏరియాలోని కొన్ని సింగరేణి క్వార్టర్స్ ఖాళీ చేయించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నూతనంగా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారు. ఐతే ఈ రోడ్డు వెడల్పు కార్యక్రమానికి ముందు 73 సింగరేణి క్వార్టర్లు సరిపోతుందని భావించిన తరువాత 84 క్వార్టర్లు కావాలని మరో జాబితా వెల్లడించారు. ఇందులో సింగరేణి క్వార్టర్లలో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇందులో క్వార్టర్స్ వాసులు ఐక్యంగా కోర్టును ఆశ్రయించారు. ఇక పోలీసుల సహకారంతో సింగరేణి భద్రతా సిబ్బంది శివాజీనగర్‌లోని క్వార్టర్స్ కరెంట్ కట్ చేశారు. కార్మికులు వారి కుటుంబీకులు అడ్డుకున్న కూడా పోలీసుల సహకారంతో కరెంట్ తొలగించారు. పోలీసుల సహకారంతో ఇలా సింగరేణి యాజమాన్యం కరెంట్ తీసేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కేశోరాం సిమెంట్ కార్మికుల అధ్యక్షుడు కౌశిక హరి అడ్డుకునేందుకు ప్రయత్నం విఫలం అయింది. అనంతరం సింగరేణి జిఎం కార్యాలయానికి వెళ్లారు. జిఎం కార్యాలయంలో లేకపోవడంతో కౌశిక హరి ఫోన్ ద్వారా మాట్లాడారు. సింగరేణి సిఅండ్ఎండిని కూడా ఈ విషయాన్ని సంప్రదించారు.

**భవిష్యత్‌పై జరిగే అభివృద్ధి పాల్గొని సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధం : రామగుండం ఎమ్మెల్యే వర్గీయులు ...** గడిచిన 30 ఏళ్ల నుంచి తన శక్తికి మంచి ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే పోరాటాన్ని ప్రజలు గుర్తించుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించారని, ఈ క్రమంలో లక్ష్మినగర్‌లో ఉన్న ఏకైక ప్రధాన వ్యాపార కేంద్రాన్ని విస్తరించడానికి తీసుకున్న నిర్ణయం వల్ల వ్యాపారస్తులు, ప్రజలు హర్షిస్తుంటే, ఈ విధమైన అభివృద్ధి జరిగితే తమకు రాజకీయ భవిష్యత్ ఉండదనే ఆలోచనతో కొంత మంది బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలతో సింగరేణి కార్మికుల కుటుంబాలను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, ఇప్పటికైనా కుట్రలను ఆపి పట్టణ భవిష్యత్‌పై జరిగే అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొని విలువైన సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని రామగుండం ఎమ్మెల్యే వర్గీయులు తెలిపారు.






# ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి ట్రాక్టర్ దొంగతనం

**- సిసి కెమెరాల ఆధారంగా దొంగల పట్టివేత - సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్**



**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే ట్రోల్‌ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ అన్నారు. బోయినిపల్లి మండలం వర్ధవెళ్ళి గ్రామానికి చెందిన సాయి, వెంకటేష్, వంశీలు ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి డబ్బులు సరిపడక బోయినిపల్లి మండలం రాజన్నపేటకు చెందిన ఈడుగు కనుకయ్య తన పొలంలో దున్నటానికి ట్రాక్టర్ ను పెట్టుకోగా అది గమనించిన ముగ్గురు వ్యక్తులు ఆ ట్రాక్టర్ ను దొంగలించి అమ్మాలని నిర్ణయించుకున్నారు. రాత్రి సమయంలో ఎవరు లేని సమయంలో ట్రాక్టర్ కు ఉన్న కేజీ వీల్స్ ను అక్కడే వదిలేసి ట్రాక్టర్ కు ఉన్న కల్టీవేటర్ తో సహ దొంగలించుకుని పారిపోయారు. ఈడుగు కనకయ్య ఈనెల 2వ తేదిన బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు. కాగా దర్యాప్తు లో భాగంగా వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, కానిస్టేబుళ్ళు కోటేశ్వర్, తిరుపతి లతో టీం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందితులు ట్రాక్టర్ ను రాజన్నపేట నుంచి దేహశాయిపల్లి, రత్నంపేట, గుండన్నపల్లి, కోరెం, వట్టెంలా, నూకలమర్రి, నర్సింగాపూర్ (చందుర్తి మండలం), మల్యాల(చందుర్తి మండలం), లింగన్నపేట(రుద్రంగి మండలం), మానాల, భీమ్‌ఘల్, ఆర్మూర్ తో పాటు వివిధ గ్రామాల మీదుగా లోకేశ్వరం మండలంలోని మోడెం గ్రామానికి చేరుకోని అదే గ్రామానికి చెందిన గంజాయి పోశెట్టి తండ్రి రాములు అమ్మగా ఆ నలుగురు నిందితులను శనివారం అదుపులోకి తీసుకోని అరెస్టు చేసి వారి వద్ద నుండి జాన్‌డీర్ ట్రాక్టర్, కల్టివేటర్ (4,50,000 రూపాయలు) స్విఫ్ట్ డిజైర్ కార్, ద్విచక్ర వాహనం, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోని రిమాండ్ కి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ... సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే ట్రోల్‌ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నిషేదమని, ఆన్‌లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో చాకచాక్యంగా వ్యవహరించిన సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, కానిస్టేబుల్ కోటేశ్వర్, తిరుపతి లను అభినందించి రివార్డు అందజేశారు. ఎస్‌పి వెంట ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.













